ఈనాడు నిజామాబాద్

శుక్రవారం 11 ఆగస్టు 2017 | 16 పేజీలు

శ్రీరాంసాగర్ జలాశయానికి జలకళ సంతరింపజేసి ఉత్తర తెలంగాణ జిల్లాల్లో పొలాలను సస్యశ్యామలం చేసేందుకు ఉద్దేశించిన పునరుజ్జీవ పథకానికి గురువారం ముఖ్యమంత్రి కేసీఆర్ శంకుస్థాపన చేసి పైలాన్ ఆవిష్కరించారు. నిజామాబాద్, కామారెడ్డి, నిర్మల్, కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, వరంగల్ తదితర జిల్లాల నుంచి పెద్ద ఎత్తున రైతులు, తెరాస మద్దతుదారులు పోటెత్తారు. మంత్రి పోచారం శ్రీనివాసరెడ్డి స్వాగతోపన్యాసం చేశారు. మంత్రులు ఇంద్రకరణ్‌రెడ్డి, హరీశ్ రావులు మాట్లాడారు. అనంతరం ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రసంగించారు.బాల్కొండ ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డి సభకు అధ్యక్షత వహించారు. – ఈనాడు, నిజామాబాద్, న్యూస్‌టుడే, మెండోరా, ఆర్మూరు

(వివరాలు.. 7లో)



ముఖ్యమంత్రిని సన్మానించి జ్ఞాపిక అందజేస్తున్న బాల్కొండ ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డి



బహిరంగ సభలో మాట్లాడుతున్న సీఎం కేసీఆర్

"నిజామాబాద్ జిల్లాతో నాది విడయదీయరాని గాఢమైన అనుబంధం. మోతె గ్రామం తొడిగిన మొగ్గను నేను. తెలంగాణ ఉద్యమంలో మోతెకు వచ్చి ఊరి మట్టితో ముడుపుకట్టా. తెలంగాణ సాధించిన తర్వాత వచ్చి ముడుపువిప్పి మట్టిని కలిపా. ఎస్సారెస్పీ నీటిని మరింత సద్వినియోగం చేసుకొని గణనీయంగా లబ్ధి పొందేలా చేస్తా"

"ఉత్తర తెలంగాణకే తలమాణికమైన శ్రీరాంసాగర్ జలాశయాన్ని అత్యున్నత స్థాయి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతా. సినీరంగం ఇటు ఆకర్షితమై విరివిగా ఇక్కడ సినిమాలు చిత్రీకరించేలా వసతులు కల్పిస్తా"

"మేడిగడ్డ నీటిని ఏడాదిలోగా శ్రీరాంసాగర్‌కు తరలించే ప్రక్రియ పూర్తికానున్న నేపథ్యంలో జలాశయంలో సమృద్ధిగా నీరు ఉంటుంది. జలాశయం నుంచి బాసర జ్ఞాన సరస్వతి అమ్మవారి క్షేత్రం వరకు గోదావరిలో లాంచీ ప్రయాణం అందుబాటులోకి తీసుకొస్తాం."

పునరుజ్జీవసభలో ముఖ్యమంత్రి కేసీఆర్

జలన సంబురం

- పునరుజ్జీవ కార్యక్రమానికి పోటెత్తిన ప్రజలు
- పర్యాటక ప్రాంతంగా ఎస్సారెస్పీ
- జలాశయం నుంచి బాసర వరకు లాంచీ ప్రయాణం
- బహిరంగ సభలో ముఖ్యమంత్రి కేసీఆర్



మంత్రి హరీశ్‌రావుతో ఆర్మూర్ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి మాటామంతి






ఎంపీ కవితతో జిల్లా మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి ముచ్చట్లు

ముఖ్యమంత్రి కేసీఆర్ బుధవారం సాయంత్రమే జిల్లాకు చేరుకున్నారు. రాత్రి శ్రీరాంసాగర్ అతిథి గృహంలో బసచేశారు. గురువారం ఉదయం నుంచి పర్యటన ప్రారంభించారు.

- అల్పాహారం (ఇడ్లీ, వడ, దోశ)
- పుస్తక పఠనం పూర్తి
- జిల్లా అధికారులతో చర్చలు
- రాష్ట్ర మంత్రులతో మంతనాలు
- పైలాన్ వద్దకు రాక
- పైలాన్ ఆవిష్కరణ
- అతిథి గృహానికి పయనం
- ప్రాజెక్టు అధికారులతో సమీక్ష
- మధ్యాహ్న భోజనం
- సభాస్థలికి పయనం
- సభాస్థలికి చేరిక
- ప్రసంగం ప్రారంభం
- ముగిసిన ప్రసంగం



బ్యాంకుల వారీగా చేరిన రుణ లక్ష్యం



రుణగోస

- ప్రదక్షిణ చేస్తేనే పంట రుణం
- ఆన్‌లైన్‌లో వివరాలు లేక అవస్థలు
- ఇప్పటికే సగం మందికే మంజూరు

న్యూస్‌టుడే, నిజామాబాద్ వ్యవసాయం

ఖరీఫ్ సీజన్ ప్రారంభమై రెండు నెలలు పూర్తైపోయింది. జిల్లా వ్యాప్తంగా ఈ సీజన్‌లో 4.72 లక్షల ఎకరాల్లో పంటలు సాగు చేస్తారని వ్యవసాయశాఖ అంచనా వేసింది. ఇందులో ఇప్పటి వరకు 3,58,334 ఎకరాల్లో సాగు మొదలైంది. ఈ సీజన్‌లో రూ. 1,560 కోట్ల పంట రుణాలివ్వాలని లక్ష్యంగా నిర్ణయించారు. కానీ ఇప్పటివరకు రూ. 796 కోట్లు మాత్రమే ఇచ్చారు. అంటే 52 శాతానికి మించి బ్యాంకులు రైతులకు పంట రుణాలివ్వలేకపోయాయి. రెవెన్యూ ఇబ్బందులు, బ్యాంకర్ల నిబంధనలు అన్నీ వెరసి రైతులు పంట రుణం పొందేందుకు పరిహాసమాడుతున్నాయి. ఈ నెలాఖరుకు పంటల బీమా గడువు పూర్తవుతుంది. ఈ లోగా ఎంతమంది రైతులకు ప్రయోజనం చేకూరుతుందనేది ప్రభుత్వపెద్దలే పరిశీలించాలి.

ఆన్‌లైన్ పహాణీలు లేక ఇక్కట్లు..

జిల్లావ్యాప్తంగా 2.60 లక్షల మంది రైతులున్నారు. వీరిలో 2,40,923 మంది రైతులకు 1 బీ (మిగతా 7లో)

జిల్లాలో ఈ ఖరీఫ్ సాగు	సాగుచేసే రైతులు	ఇప్పటి వరకు పంటరుణాలు తీసుకొన్న రైతులు	ఈ సీజన్ పంట రుణ లక్ష్యం	ఇప్పటి వరకు పంపిణీ చేసింది
3,58,334 ఎకరాలు	2.60 లక్షల మంది	96 వేల మంది	రూ. 1,560 కోట్లు	రూ. 796 కోట్లు

సమాచారం ఇవ్వమంతే

ఏడాదిగా ఎదురుచూపులు

విద్యాశాఖలో స.హ. చట్టం దరఖాస్తుదారుల పాట్లు



డీఈవో కార్యాలయం

న్యూస్‌టుడే, నిజామాబాద్ విద్యావిభాగం

పాలనలో పారదర్శకత, జవాబుదారితనం పెంపొందించడం, అధికారుల్లో నిజాయతీ ఉండేలా ప్రజాధనం దుర్వినియోగం కాకుండా పరిరక్షించడానికి ప్రభుత్వం సమాచార హక్కు చట్టాన్ని అందుబాటులోకి తెచ్చింది. చట్టం అమలులోకి వచ్చి పుష్కర కాలమైనా విద్యాశాఖలో ఇంకా నిర్లక్ష్యపు నీడలు అలుముకున్నాయి. అడిగిన సమాచారం ఇవ్వడంలో ఆలస్యం చేస్తూ దరఖాస్తుదారులకు అధికారులు చుక్కలు చూపిస్తున్నారు. అవినీతి సమాచారం ఇవ్వడం పక్కనపెడితే సాధారణ సమాచారం కూడా అందజేయడంలో ఆలస్యమవుతుందంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఇప్పటికే దరఖాస్తుల సంఖ్య రోజురోజుకు పెరుగుతున్నాయి. కాని సమాధానాలు మాత్రం ఇవ్వడం లేదు.


జిల్లా విద్యాశాఖ పరిధిలో ఎటువంటి సమాచారాన్నైనా స.హ. చట్టం ద్వారా పౌరులు పొందే హక్కు ఉంటుంది. విద్యాహక్కు చట్టం అమలు తీరు, ప్రైవేటు పాఠశాలల డొనేషన్లు, ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు, ఏడాది ఖర్చు, పాఠశాలల్లో క్రీడామైదానాల వివరాలు, అధికారుల తనిఖీ వివరాలు.. ఇలా విద్యా సంబంధిత విషయాలను స.హ. చట్టం ద్వారా దరఖాస్తు చేసుకొని తెలుసుకోవచ్చు. కానీ గత విద్యా సంవత్సరం నుంచి అడిగిన సమాచారాన్ని పూర్తి స్థాయిలో ఇవ్వడం లేదు. ఏదో కారణం చెప్పి దాటవేస్తున్నారు. మూడు నెలల క్రితం కొందరు తమకు కావలసిన సమాచారం అడిగితే ఇవ్వడంలో నిర్లక్ష్యం ఎదురవుతుందని వాపోతున్నారు. అడిగిన సమాచారంలో 80 శాతం 4(1)బి కి సంబంధించిందే. అయినా ఇవ్వడం లేందంటున్నారు. జిల్లాల్లో అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ఏడాదికి సుమారు 1200 దరఖాస్తులు వెళ్తుంటాయి. ఇందులో విద్యాశాఖకు సుమారు 50 వరకు వస్తాయి.

జరిమానాలు విధించినా మారని తీరు..

గతంలో ఉద్దేశపూర్వకంగానే సమాచారం ఇవ్వలేదని తేలడంతో సమాచార కమిషన్ ఆగ్రహం వ్యక్తం చేసింది. మూడేళ్లలో రెండు సార్లు రూ.వేయి చొప్పున జరిమానా విధించింది. అయినా విద్యాశాఖ అధికారుల్లో మార్పు రావడం లేదు. దరఖాస్తు చేసుకున్న నెలల తరబడి వేచిచూడాల్సిన పరిస్థితి నెలకొంది. అడిగితే నిర్లక్ష్య సమాధానమే వస్తుంది.

వివరాలు లేదంటూ సమాధానం

జిల్లాలో ప్రభుత్వ ఉపాధ్యాయులు క్రమశిక్షణను ఉల్లంఘిస్తే డీఈవో చర్యలు తీసుకుంటున్నారు. కానీ విద్యాశాఖ కార్యాలయంలో వివరాలు అడిగితే లేదంటూ సమాధానం ఇస్తున్నారు. వాటిపైన డీఈవో పర్యవేక్షణ చేయాలి. స.హ.చట్టం అమలయ్యేలా చూడాలి. **- గడ్డం రాజు**



అడిగితే కచ్చితంగా ఇస్తాం



స.హ. చట్టం ద్వారా దరఖాస్తు చేసుకుంటే అందుబాటులో ఉన్న వివరాలు కచ్చితంగా ఇస్తాము. మూడు నెలలుగా సమాచారం ఇవ్వడం లేదని నా దృష్టికి రాలేదు. నిబంధనలకు లోబడి తొందరగా అందేలా చూస్తాను.

- రాజేశ్,
జిల్లా విద్యాశాఖాధికారి

ఇవీ ఉదాహరణలు

- జిల్లాలోని కొందరు పౌరులు సమాచారం కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఇందులో గత మూడు నెలల నుంచి దరఖాస్తు చేసుకున్న సమాచారం అందని వారు ఎందరో ఉన్నారు. అలాగే కొందరికి అరకొర సమాచారంతో పంపారు. మరికొందరికి తమ వద్ద వివరాలు వేవంటూ ప్రత్యుత్తరం పంపారు.
- ఆర్మూర్ మండలం దేగాం గ్రామానికి చెందిన గడ్డం రాజు అనే వ్యక్తి ఉమ్మడి జిల్లాలో 2013 నుంచి ఆయా కారణాలతో సస్పెన్షన్ చేసిన ప్రభుత్వ ఉపాధ్యాయుల వివరాల కావాలని దరఖాస్తు చేసుకున్నారు. తమ వద్ద సమాచారం లేదంటూ విద్యాశాఖ అధికారులు ప్రత్యుత్తరం పంపారు.
- ఆర్మూర్‌కు చెందిన రాజు అనే వ్యక్తి విద్యాశాఖాధికారి తనిఖీలు చేపట్టిన పాఠశాలల వివరాలు, ఆర్మూర్, జక్రాన్‌పల్లి మండలాల్లో పాఠశాలల వారీగా విద్యార్థుల సంఖ్య అడిగితే ఇప్పటికీ సమాధానం ఇవ్వలేదు.
- మోర్తాడ్ మండలం తాళ్లరాంపూర్‌కు చెందిన నర్సారెడ్డి విద్యాశాఖ పరిధిలో గల మదర్సాల వివరాలను స.హ. చట్టం ద్వారా కోరితే ఆరు నెలలు గడిచినా ఇప్పటి వరకు సమాచారం లేదు.
- ఆర్మూర్ మండలం పిప్రి గ్రామానికి చెందిన దేవేందర్ గుర్తింపు పొందిన బాల బడుల వివరాలు, బడిబాటలో చేర్పించిన బాల కార్మికుల వివరాలు రెండు నెలల క్రితం అడిగారు. మొదటి అప్పీల్ చేసినా స్పందన లేదు.

సీఎంఆర్ లక్ష్యానికి ఆగస్టు గడువు
ముందే సూచించిన 'ఈనాడు'

ఇందూరు సిటీ, న్యూస్‌టుడే: సీఎంఆర్ లక్ష్యాన్ని ఆగస్టులోగా పూర్తి చేయాలని పౌర సరఫరాల శాఖ కమిషనర్ సీవీ ఆనంద్ ఆదేశించారు. గురువారం అన్ని జిల్లాల పౌర సరఫరాల అధికారులతో వీసీలో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా అధికారులతో ఆయన మాట్లాడుతూ..రాష్ట్రంలో నిజామాబాద్ జిల్లాలో ఎక్కువ వరి ధాన్యం సేకరించామన్నారు. మొత్తం 3.55 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం సేకరించటం గొప్ప విషయమన్నారు. అయితే త్వరితగతిన కస్టం మిల్లింగ్ పూర్తి చేయాల్సి ఉందన్నారు. తొలుత సెప్టెంబరు నెలాఖరు వరకు గడువు విధించినా తిరిగి ఆగస్టు నెలాఖరులోగా పూర్తి చేయాలని నిర్ణయించటం జరిగిందన్నారు. ఇప్పటికే వరి ధాన్యం సేకరణకు సంబంధించి బ్యాంకుల నుంచి తీసుకున్న రుణాలకు వడ్డీ చెల్లింపులు పెరిగాయన్నారు. ఈ నేపథ్యంలో జిల్లాలో సీఎంఆర్ లక్ష్యాన్ని ఆగస్టులోగా పూర్తి చేసేలా అధికారులు మిల్లర్లపై ఒత్తిడి పెంచాలన్నారు. మిల్లర్లు తమకు ఎదురయ్యే ఇబ్బందులను అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. ఈ సమీక్షలో డీసీఎస్‌వో కృష్ణప్రసాద్, డీఎం హరికృష్ణ, ఎఫ్‌సీఐ అధికారులు, మిల్లర్ల అసోసియేషన్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

పరిశీలన చేస్తేనే..

మరోవైపు ఇదే విషయమై 'కష్టం.. కష్టమే' అనే శీర్షికన 'ఈనాడు' మినీలో కథనాన్ని ప్రచురించటం జరిగింది. ఇప్పటి వరకు జిల్లాలో 57 శాతం మేర సీఎంఆర్ లక్ష్యం పూర్తయింది. ప్రస్తుతం ఉన్న వేగంతో కొనసాగితే ఆగస్టులోగా మొత్తం లక్ష్యం చేరుకోవటం అసాధ్యమైన పని అని అధికారులకు సూచిస్తూ ప్రత్యేక కథనం ప్రచురించటం జరిగింది. ఈ నేపథ్యంలో అధికారులు మిల్లర్లపై ఒత్తిడి పెంచి సీఎంఆర్ వేగాన్ని పెంచితేనే ఆగస్టులోగా లక్ష్యానికి చేరువలో ఉండే అవకాశాలున్నాయి. ఇందుకోసం గతంలో జేసీ సూచించిన మాదిరిగా నిత్యం డీటీలు మిల్లర్ల వద్దకు వెళ్లి పరిశీలన చేస్తేనే లక్ష్యం చేరుకోగలుగుతారు.



ఉషాప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏసియన్)

స్క్రీన్1: జయ జానకి నాయక
10.40, 4.30, 7.20
నేనే రాజు నేనే మంత్రి
1.30, 10.30(రాత్రి)
స్క్రీన్2: జయ జానకి నాయక 1.35
ఫిదా 4.30, 10.25(రాత్రి)
నేనే రాజు నేనే మంత్రి
10.40, 7.25
స్క్రీన్3: లై
10.45, 1.25, 4.20, 7.20, 10.20(రాత్రి)

నటరాజ్(ఏసియన్ ముక్తా)- నేనే రాజు నేనే మంత్రి
11:15, 2:15 6:15, 9:15 (రాత్రి)

విజయ్ - ఫిదా
11:15, 2:15 6:15, 9:15

లలితామహల్ -జయ జానకి నాయక
11:15, 2:15, 6:15, 9:15

అశోక్ - లై
11:15, 2:15, 6:15, 9:15

దేవి - గౌతమ్‌నంద
11:15: 2:15, 6:15, 9:15

శ్రీదేవి -లై
11.15, 2.15, 6.15, 9.15(రాత్రి).

తిరుమల - **టాయిలెట్-ఏక్ ప్రేమ్‌కథ(హిందీ)**
11:15, 2:15, 6:15, 9:15

న్యూస్‌టుడే, నిజామాబాద్ సాంస్కృతికం

విద్యార్థుల స్వచ్ఛత ప్రతిజ్ఞ

కాచాపూర్(భిక్కనూరు), న్యూస్‌టుడే: మండలంలోని కాచాపూర్ ఉన్నత పాఠశాల విద్యార్థులచే గురువారం స్వచ్ఛత వారోత్సవాల సందర్భంగా ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసాచారి మాట్లాడుతూ.. ఆరుబయట మల విజర్జన వల్ల కలిగే అనర్థాల గురించి వివరించారు. మరుగుదొడ్డి ఆవశ్యకత గురించి తల్లిదండ్రులకు వివరించాలని విద్యార్థులకు సూచించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయుల బృందం పాల్గొన్నారు.


స్వచ్ఛత ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థులు

మంచి పుస్తకాలతో జ్ఞాన సముపార్జన

నాందేడ్, న్యూస్‌టుడే: జ్ఞానం సంపాదించాలంటే మంచి పుస్తకాలు చదవాలని, విద్యార్థులు పాఠ్యాంశాలతోపాటు ఇతర పుస్తకాలు చదవాలని కలెక్టర్ అరుణ డోంగ్రే పేర్కొన్నారు. నాందేడ్ జిల్లా కేంద్రంలోని గ్రంథాలయంలో గురువారం ఏర్పాటు చేసిన శాఖా గ్రంథాలయ యోజన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. పాఠశాల స్థాయి నుంచి పుస్తకాలు చదవడం అలవాటు చేసుకుంటే జ్ఞాపక శక్తి మెరుగవుతుందని తెలిపారు. ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం పులువురు విద్యార్థులకు పస్తకాలు అందజేశారు. కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్ సంతోష్ పాటిల్, ఔరంగాబాద్‌కు చెందిన సహాయ గ్రంథాలయ అధికారి అశోక్ గాడేకర్ తదితరులు పాల్గొన్నారు.



ప్రత్యేక రైలు ప్రారంభం

నాందేడ్, న్యూస్‌టుడే: బోలో సోనిహాల్ సత్ శ్రీ అకాల్ అంటూ జయజయ ధ్వానాల మధ్య గురుగోవింద్ సింహ్‌జీ మహరాజ్ 350వ జయంతి సందర్భంగా హేమకుండా తీర్థయాత్ర ప్రత్యేక రైలును బుధవారం రాత్రి ప్రారంభించారు. గురుద్వారా ముఖ్య జత్తేదార్ సంత్‌బాబా కుల్‌వంత్‌సింగ్, సంత్‌బాబా బల్వింందర్‌సింగ్, సంత్ బాబా ప్రేమ్‌సింగ్ నాందేడ్ రైల్వే స్టేషన్ నుంచి రైలును ప్రారంభించారు. కార్యక్రమంలో గురుద్వారా బోర్డు స్థానిక ఛైర్మన్ ధాన్‌సింగ్ బుంగాయి, సచివ్ బాగేంద్రసింగ్, గురుమిత్‌సింగ్ మహాజన్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డుపై మొక్కలు నాటి నిరసన

నాందేడ్, న్యూస్‌టుడే: నగరంలో రహదారులన్నీ గుంతలు ఏర్పడి వాహనదారులకు, పాదాచారులకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయని గురువారం శివసేన కార్పొరేటర్ తుల్జేష్ యాదవ్ ఆధ్వర్యంలో కార్యకర్తలు రహదారిపై మొక్కలు నాటి నిరసన తెలిపారు. నగరంలో వర్షం పడిదంటే రోడ్లన్నీ నీట మునుగుతున్నాయని నిరసన తెలిపారు. వెంటనే మరమ్మతులు చేయని పక్షంలో ఆందోళన తీవ్రం చేస్తామని పేర్కొన్నారు. నాయకులు బానుదాస్, సంజయ్ తదితరులు పాల్గొన్నారు.


పుస్తకాలు అందిస్తున్న కలెక్టర్ అరుణ్ డోంగ్రే


రోడ్డుపై మొక్కలు నాటి నిరసన తెలుపుతున్న కార్పొరేటర్ తుల్జేష్ యాదవ్

ప్రసవ సేవలు రెట్టింపు

103 100 పడకల బోధన్ ఏరియా ఆస్పత్రి జులైలో ప్రసవాల సంఖ్య ఇది. స్పెషాలిటీ వైద్య సేవలందించాల్సిన ఆస్పత్రిలో ప్రసవాల సంఖ్య సెంచరీ దాటాలంటేనే గగనంగా మారింది. అందుకు కారణం ఇక్కడ ఒక్కరే స్త్రీ వైద్య నిపుణురాలు ఉండటం.

బోధన్ పట్టణం, న్యూస్‌టుడే

వైద్య నిపుణులు అవసరం మేర అందుబాటులో ఉంటే ఎలాంటి ఫలితాలు వస్తాయో ఆర్మూర్ ఆస్పత్రిలో ప్రయోగాత్మకంగా నిరూపించారు జిల్లా, ఆస్పత్రి యంత్రాంగం. ఇక్కడి అనుభవాన్నే పాఠంగా మలచుకున్నారో ఏమో కానీ ప్రభుత్వ అధికారులు తాజాగా 'తప్పనిసరి సేవల్లో' భాగంగా పీజీ పూర్తి చేసిన వైద్య నిపుణుల నియామకాల్లో తీసుకున్న నిర్ణయం ఆస్పత్రులకు జీవం పోసేదిగా మారింది. ముఖ్యంగా మౌలిక వసతులు ఉండీ ప్రసవ వేదన అనుభవిస్తున్న బోధన్ లాంటి ఏరియా ఆస్పత్రులకు ఇది వరంగా మారనుంది. కేటాయించిన వైద్య నిపుణులు విధుల్లో చేరితే ఏరియా ఆస్పత్రిలో ప్రసవ సేవలు రెట్టింపయ్యే ఆస్కారముంది. పైగా బోధన్ ఆస్పత్రిలో తప్పనిసరి సేవలందించే వైద్యులకు వేతనం రెట్టింపు ఇవ్వనున్నారు. ఇలా అందించే ఆస్పత్రుల జాబితాలో జిల్లాలో బోధన్ ఆస్పత్రికి మాత్రమే చోటు లభించింది. దీంతో వైద్య నిపుణులు 'తప్పనిసరిగా' ప్రసవ వేదనను తొలగిస్తారన్న ఆశాభావం వ్యక్తమవుతోంది.



ప్రాంతీయాస్పత్రికి ఐదుగురు వైద్య నిపుణులు

విధుల్లో చేరితే రెండింతల వేతనం

జిల్లాలో ఒక్క బోధన్‌కే కేటాయింపు

సర్కారీ సేవలకే మొగ్గు..

జిల్లాలో బోధన్ డివిజన్, ఆర్మూర్ ప్రాంతం సామాజిక పరిస్థితులు భిన్నంగా ఉంటాయి. ఆర్మూర్ ప్రాంతంలో ప్రజల ఆర్థిక పరిస్థితి దృష్ట్యా ప్రభుత్వ వైద్యంపై అంతగా మక్కువ చూపరు. అలాంటి ప్రాంతంలో ఇటీవల ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రసవ సేవలు వినియోగించుకోవడానికి ముందుకు వస్తున్నారు. బోధన్‌లో ముందు నుంచీ ఎక్కువ మంది సర్కారీ వైద్య సేవలు వినియోగించుకోవడానికే ఆసక్తి చూపిస్తారు. కానీ ఇక్కడ అరకొర సేవలు ప్రజలకు ఒకింత అసహనం కలిగిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఆరు మండలాలకు ప్రధాన ఆధారమైన ఏరియా ఆస్పత్రిలో నెలకు కష్టం మీద వంద ప్రసవాలు మాత్రమే నమోదవుతున్నాయి. ఉన్న ఒక్క వైద్యురాలిపై అధిక భారం మోపలేమనే ఆలోచనతో అధికారులు మరో స్త్రీ వైద్య నిపుణుల నియామకానికి యత్నిస్తున్నారు. వైద్య నిపుణుల సంఖ్య పెంచితే ఇక్కడ నెలకు 200 వరకు ప్రసవాలు చేయవచ్చన్నది అధికారుల అంచనా.

అదనపు వేతన ఆస్పత్రిగా

మారుమూల ప్రాంతాల్లో పనిచేయడానికి అయిష్టం ప్రదర్శిస్తుండటంతో ఆస్పత్రుల్లో నిపుణుల సేవలు మృగ్యమవుతున్నాయి. ఈ నేపథ్యంలో మారుమూల ప్రాంతాల్లో వైద్య సేవలందించే కేంద్రాల్లో పనిచేసే 'తప్పనిసరి వైద్యులకు' రెట్టింపు వేతనాలివ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. సాధారణంగా తప్పనిసరి సేవలకు ప్రభుత్వం వైద్యులకు నెలకు రూ. 40 వేలు చెల్లిస్తుంది. అయితే ప్రభుత్వం ఎంపిక చేసిన మారుమూల ఆస్పత్రుల్లో పనిచేస్తే రూ. 80 వేల వేతనం ఇస్తారు. అలా మారుమూల ప్రాంతంగా బోధన్‌ను ఎంపిక చేసింది.

ఇంకా ఉత్తర్వులు రాలేదు

- డాక్టర్ శివదాస్, వైద్యపర్యవేక్షకుడు, బోధన్

తప్పనిసరి వైద్యుల కేటాయింపు జరుగుతుంది. ఇంకా అధికారిక ఉత్తర్వులేవీ రాలేదు. ఇక్కడి అవసరాలను వివరిస్తూ గతంలో ఉన్నతాధికారులకు లేఖలు రాశాం. నిపుణుల కేటాయింపులో బోధన్‌కు ప్రాధాన్యం లభిస్తుంది.

291 ఆర్మూర్ 30 పడకల ఆస్పత్రిలో జులైలో జరిగిన ప్రసవాలు ఇవి. ఈ ఆస్పత్రి దశాబ్దపు చరిత్రలో నమోదైన కేసులన్నీ కలిపినా గత రెండు నెలల గణాంకాలకు సరిపోవు. అందుకు కారణం ఇక్కడ ముగ్గురు స్త్రీ వైద్య నిపుణులు, ఒక మత్తు మందు వైద్యుడు అందిస్తున్న ప్రణాళికాబద్ధమైన సేవలే. ఇక్కడ ఒక్క జూన్‌లోనే 333 ప్రసవాలు నమోదై జిల్లా రికార్డు నెలకొల్పింది.

తాజాగా ఐదుగురు 'తప్పనిసరి వైద్యులు'

పీజీ పూర్తి చేసిన తరువాత ఏడాదిపాటు ప్రభుత్వ ఆస్పత్రుల్లో సేవలందించాలన్న నిబంధన కింద తాజాగా ప్రభుత్వం వైద్య నిపుణులను ఆస్పత్రులకు కేటాయించింది. అందులో భాగంగా బోధన్ ఏరియా ఆస్పత్రి పరిస్థితిని పరిగణలోకి తీసుకుని కేటాయించింది. మొత్తం ఐదుగురు వైద్య నిపుణులను కేటాయిస్తే అందులో ఇద్దరు స్త్రీ వైద్య నిపుణులు, ఇద్దరు పిల్లల వైద్యులు, మరొక మత్తుమందు వైద్యుడు రానున్నారు. ఈ కేటాయింపుతో బోధన్ ఏరియా ఆస్పత్రిలో ప్రసవాల సంఖ్య పెంచాలన్న ప్రభుత్వ లక్ష్యం ప్రస్ఫుటమవుతోంది. ఈ వైద్య నిపుణులు విధుల్లో చేరితే మాతా, శిశు సంరక్షణకు అమ్మఒడి కార్యాక్రమం ముఖ్యోద్దేశాన్ని నెరవేర్చడానికి ఆస్కారమేర్పడుతుంది. కేటాయించిన వైద్యులు వారంలో విధుల్లో చేరాలని స్పష్టం చేయడంతో ఆ మేరకు వైద్యులు అందుబాటులోకి వచ్చే అవకాశముంది.



ఇప్పటికే జాతీయ ఆరోగ్య మిషన్ కింద పనిచేస్తున్న స్త్రీ వైద్య నిపుణురాలికి నెలకు రూ. లక్ష చెల్లిస్తున్నారు.

రేడియాలజిస్టు వస్తే..

బోధన్ ఏరియా ఆస్పత్రిలో తప్పనిసరి వైద్యుల కేటాయింపు జాబితాలో మార్పులు చోటు చేసుకోకపోతే ఇప్పుడున్న ఆరోగ్య మిషన్ వైద్య నిపుణురాలితోపాటు తప్పనిసరి వైద్య నిపుణులతో కలిపితే ముగ్గురు స్త్రీ వైద్య నిపుణులు అందుబాటులోకి వస్తారు. దీంతో గర్భిణుల పరీక్షలు, శస్త్రచికిత్సలు, ఆ తరువాతి సేవలందించడంపై పని విభజన జరిగి ప్రసవ సేవలు పెరుగుతాయి. నలుగురు పిల్లల వైద్యులున్నా అందులో ఒకరు పర్యవేక్షణాధికారిగా వెళ్లినా మిగిలిన ముగ్గురు సేవలందించనున్నారు. మత్తుమందు వైద్య నిపుణుడి కొరతా తీరనుంది. కానీ రేడియాలజిస్టు కావాల్సి ఉంది. అందుకు జాతీయ ఆరోగ్య మిషన్‌లో నెలకు రూ. లక్ష వరకు వేతనం ఇచ్చి నియమించుకునే ఆస్కారముందని అధికారవర్గాలు పేర్కొంటున్నాయి. లేదా అనుమతి పొందిన రేడియాలజిస్టు ద్వారా పొరుగుసేవలు పొందడానికి ఉన్న వెసులుబాటును పరిశీలిస్తే బోధన్ ఏరియా ఆస్పత్రికి ప్రసవ వేదన తీరినట్లే.



జయశంకర్ విగ్రహానికి వినతి పత్రం ఇస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులు

జయశంకర్ విగ్రహానికి వినతి

నిజామాబాద్ సిటీ, న్యూస్‌టుడే: తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజన ఏజెన్సీ కార్మికులు గురువారం ఆచార్య జయశంకర్ విగ్రహానికి గురువారం వినతిపత్రం అందజేశారు. కలెక్టరేట్ ఎదుట రిలే దీక్షలు చేస్తున్న వారు కంఠేశ్వర్ ప్రాంతానికి ర్యాలీగా విగ్రహం వద్దకు వెళ్లి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వం తమపై దయచూపడం లేదని, మీ ద్వారానైనా ప్రభుత్వం కళ్లు తెరిచే విధంగా చూడాలని కోరారు. మధ్యాహ్న భోజనానికి అవసరమైన వంట సామగ్రిని ప్రభుత్వం అందించాలని కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి చక్రపాణి పేర్కొన్నారు. ప్రతి కార్మికునికి రూ. 15 వేల వరకు వేతనాలు అందించాలన్నారు. పౌష్టికాహారానికి అవసరమైన కోడిగుడ్లను ప్రభుత్వమే సరఫరా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షురాలు భారతి, సుజాత, లక్ష్మి, నర్సవ్వ, గంగాధర్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

శ్రీమన్నారాయణచారికి హిందీ జాతీయ పురస్కారం



నిజామాబాద్ సాంస్కృతికం, న్యూస్‌టుడే: జిల్లా కేంద్రానికి చెందిన యువ కవి, అలీసాగర్ జడ్పీహెచ్ఎస్ హిందీ ఉపాధ్యాయులు శ్రీమన్నారాయణ చారి(విరాట్)కి హిందీ సాహిత్యంలో చేసిన సేవలకు ఆశీష్ చంద్ర శుక్ల జాతీయ స్థాయి పురస్కారం లభించింది. ఈ పురస్కారానికి దక్షిణ, ఈశాన్య, తూర్పు రాష్ట్రాల నుంచి ఒక్కొక్కరిని ఎంపిక చేశారు. ఇందులో హిందీ సాహిత్యంలో మన జిల్లాకు చెందిన చారికి ఈ పురస్కారం ప్రకటించడం విశేషం. అఖిల భారత సాహిత్యం, పాత్రికేయుల జాతీయ సమ్మేళనం-2017 సంస్థ వారిచే ఉత్తరప్రదేశ్‌కు చెందిన గజియాబాద్ జిల్లా గహమారేలో వచ్చే సెప్టెంబరు 3న పురస్కారాన్ని ప్రదానం చేయనున్నారు. ఈ మేరకు గురువారం సంస్థ ప్రతినిధులు సమాచారాన్ని అంతర్జాలం ద్వారా పంపించారు. ఈ పురస్కారానికి తనను ఎంపిక చేయడం సంతోషంగా ఉందని, ఇందూరుకు అంకితం చేస్తున్నట్లు చారి 'న్యూస్‌టుడే'తో పేర్కొన్నారు.

ఎంఈ ఆత్మహత్యపై ఏసీబీకి క్లీన్‌చిట్

న్యాయ విచారణ అనంతరం తెలిపిన హెచ్ఆర్సీ

నిజామాబాద్ నేరవిభాగం, న్యూస్‌టుడే: నిజామాబాద్ నగరపాలక సంస్థ మున్సిపల్ ఇంజినీర్ సీహెచ్ వెంకటేశ్వర్లు ఆత్మహత్య చేసుకున్న కేసులో అనిశాకు జాతీయ మానవ హక్కుల కమిషన్ క్లీన్‌చిట్ ఇచ్చింది. ఈ మేరకు కేసు విచారణ అధికారి, నగర సీఐ సుభాష్ చంద్రబోస్‌కు లిఖితపూర్వకంగా తెలిపింది. తదుపరిగా మీ విచారణలో భాగంగా ఏమైనా చర్యలు తీసుకోవచ్చని సూచించింది. దీంతో ఏసీబీ అధికారులకు ఈ కేసు నుంచి ఉపశమనం లభించింది. ఈ ఏడాది జనవరి 21న ఎంఈ వెంకటేశ్వర్లు రూ. 20 వేలు లంచం తీసుకున్న సమయంలో ఏసీబీ డీఎస్పీ నరేందర్‌రెడ్డి నేతృత్వంలోని బృందం దాడి చేసి పట్టుకుంది. అనంతరం నిజామాబాద్ నగరపాలక సంస్థ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో వెంకటేశ్వర్లుని మీడియా ముందు ప్రవేశపెట్టారు. అవమాన భారంతో వెంకటేశ్వర్లు తన దుస్తుల కోసం సుభాష్‌నగర్‌లోని ఇంటికి తీసుకెళ్లాలని కోరారు. దీంతో ఏసీబీ అధికారులు ఈయన్ను ఇంటికి తీసుకెళ్లిన వెంటనే అపార్టుమెంట్ పైనుంచి దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. వెంటనే ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. ఈ విషయం తెలుసుకున్న మున్సిపల్ అధికారులు, వెంకటేశ్వర్లు కుటుంబ సభ్యులు ఆసుపత్రిలో ఆందోళన చేపట్టారు. ఏసీబీ అధికారుల తప్పిదం, నిర్లక్ష్యం వల్లే ఆత్మహత్య చేసుకున్నారని ఆరోపించారు. ఈ నేపథ్యంలో పోలీసులు న్యాయ విచారణకు ఆదేశించారు. ఘటనపై అప్పట్లో జాతీయ మానవ హక్కుల కమిషన్ జిల్లా యంత్రాంగానికి నోటీసులు జారీ చేసింది. 22వ తేదీన న్యాయమూర్తి సమక్షంలో వెంకటేశ్వర్లు మృతదేహానికి పంచనామా నిర్వహించారు. న్యాయమూర్తి స్వయంగా విచారణ జరిపారు. అందరి వాంగ్మూలాలు సేకరించిన పిదప నెల కిందట కేసు విచారణ అధికారికి సీల్డ్ కవరులో నివేదిక పంపారు. ఈ నివేదికను జిల్లా యంత్రాంగం జాతీయ మానవ హక్కుల కమిషన్, ప్రభుత్వానికి విడివిడిగా చేరవేసింది. ఇందులో భాగంగా ఇటీవల మానవ హక్కుల కమిషన్ ఏసీబీకి క్లీన్‌చీట్ ఇచ్చినట్లు సమాచారం. ఆత్మహత్య వెనుక ఏసీబీ అధికారుల తప్పిదమేమి లేదని తెలిపింది. ఇదే సమయంలో పోలీసులు తదుపరి విచారణలో భాగంగా ఏమైనా చర్యలు తీసుకోవచ్చని సూచించింది. అయితే రాష్ట్ర ప్రభుత్వానికి పంపిన నివేదికకు సంబంధించి ఇంకా ఎటువంటి స్పందన రాలేదు. ప్రభుత్వం నుంచి కూడా క్లీన్‌చీట్ ఇచ్చే అవకాశాలు ఉన్నాయని తెలుస్తోంది. ప్రభుత్వం నుంచి నివేదిక వచ్చిన వెంటనే కేసుని మూసి వేయటమా? లేక కొనసాగించటమా? అన్నది పోలీసులు నిర్ణయించనున్నారు.

బోధన్

క్రమశిక్షణతో చదివి ఉన్నతంగా ఎదగాలి

బోధన్ గ్రామీణం, న్యూస్‌టుడే: విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని ఉన్నతంగా ఎదగాలని బోధన్ తహసీల్దార్ గంగాధర్ మానవతా సదన్‌కు చెందిన విద్యార్థులకు సూచించారు. గురువారం ఆయన బోధన్‌లోని విజయసాయి పాఠశాలలో చదువుకుంటున్న సదన్‌కు చెందిన విద్యార్థులతో మాట్లాడారు. వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ప్రిన్సిపల్ కృష్ణమోహన్, చక్రవర్తి, ఆర్ఐ అశోక్ ఉన్నారు.

మండలానికి 2 లక్షల టేకు వేర్లు

ఎడపల్లి, న్యూస్‌టుడే: మండలానికి గురువారం రెండు లక్షల టేకు వేర్లు వచ్చాయి. వీటిని అధికారులు గ్రామాల వారీగా పంపిణీ చేశారు. రైతులు తమ పంట పొలాల్లో గట్లపై వీటిని నాటుకోవాలని ఎంపీడీవో రాజేశ్వర్, ఏవో శ్రీనివాస్‌రావులు సూచించారు. వ్యవసాయ అధికారి దగ్గర రైతులు తమ భూముల వివరాలు ఇస్తే వీటిని అందజేస్తారన్నారు.

ప్రోత్సాహక చెక్కు పంపిణీ



లబ్ధిదారునికి చెక్కు అందజేస్తున్న ఎంపీపీ, ఎంపీడీవో

బోధన్ గ్రామీణం, న్యూస్‌టుడే: కులాంతర వివాహం చేసుకున్న మండలంలోని సాలూరకు చెందిన నరేష్‌కు ప్రభుత్వం నుంచి అందిన ప్రోత్సాహకాన్ని ఎంపీపీ గంగాశంకర్ అందించారు. ఈ మేరకు గురువారం మండల పరిషత్ కార్యాలయంలో ఆయనకు రూ.10 వేల చెక్కును అందించారు. కార్యక్రమంలో ఎంపీడీవో మల్లారెడ్డి, సూపరింటెండెంట్ వరదరాజులు, అల్లెరమేష్ నాగేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమాధికారికీ వినతి



జిల్లా అధికారికి వినతిపత్రం ఇస్తున్న వామపక్ష విద్యార్థులు

బోధన్ పట్టణం, న్యూస్‌టుడే: సంక్షేమ వసతిగృహాల్లో మౌలిక వసతులు కల్పించాలని వామపక్ష విద్యార్థి సంఘాలు గురువారం బోధన్‌కు వచ్చిన జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి మోహన్‌రెడ్డికి వినతిపత్రం ఇచ్చారు. మెనూ అమలు, కొరవడిన వసతులు కల్పించాలని కోరారు. విద్యార్థులకు అందాల్సిన రాతపుస్తకాలు, వసతి గృహాలపై పర్యవేక్షణ పెంచాలని విజ్ఞప్తి చేశారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో నాగరాజు(ఏఐఎస్బీ), సంజయ్(ఎప్ఎఫ్ఐ), మోసిన్(ఏఐఎస్ఎఫ్), శివకుమార్(పీడీఎస్‌యూ) ఉన్నారు.

మహిళా సంఘం కార్యవర్గం ఏర్పాటు

తుంగిని(నవీపేట గ్రామీణం), న్యూస్‌టుడే: మండలంలోని తుంగినిలో గురువారం నిర్వహించిన గ్రామ సంఘం సర్వసభ్య సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షురాలిగా భూదేవి, ఉపాధ్యక్షురాలిగా లక్ష్మి, కార్యదర్శిగా వనజ, కోశాధికారిగా ముత్తెమ్మ, సహాయ కార్యదర్శిగా శారదలను సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం నియమ నిబంధనల గురించి ఐకేపీ సీసీ దేవేందర్ సభ్యులకు వివరించారు. ప్రభుత్వం అందించే రుణాలపై సభ్యులకు ఆయన అవగాహన కల్పించారు.

పొగచూరిన భోజనమే గత్యంతరం

☛ జాడలేని వంటగ్యాస్ కనెక్షన్లు ☛ శిథిలదశలో వంటశాలలు

విద్యాభివృద్ధికి ప్రభుత్వం కోట్లాది రూపాయలు వెచ్చిస్తున్నా మారుమూల గ్రామాల్లోని పాఠశాలల పరిస్థితి మారడంలేదు. మధ్యాహ్న భోజన వంటశాలలు శిథిలదశలో ఉండగా, కనీసం వంటగ్యాస్ కనెక్షన్ సౌకర్యం లేని పాఠశాలలు అనేకం ఉన్నాయి. వానకు తడుస్తూ, ఎండకు ఎండుతూ ఆరుబయటే వంటచేయాల్సిన దుస్థితి ఏజెన్సీ నిర్వాహకులకు నెలకొంది. పొగలోనే వంటలు చేస్తూ కంటిచూపు సమస్యలు ఎదుర్కొంటుండగా, విద్యార్థులు ఆరోగ్యానికి హాని కలిగించే పొగచూరిన భోజనం తింటున్నారు.

- రెంజల్, న్యూస్‌టుడే

బోధన్ నియోజకవర్గంలో 227 ప్రభుత్వ, ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలు ఉండగా 22,416 మంది పిల్లలు విద్యనభ్యసిస్తున్నారు. సర్కారు బడుల్లో హాజరు శాతం తగ్గకుండా ప్రభుత్వం మధ్యాహ్న భోజనం అందిస్తోంది. ఈ బాధ్యతను ఏజెన్సీలకు అప్పగించారు. మధ్యాహ్న భోజనానికి రోజూ ఒక్కో విద్యార్థికి ప్రాథమిక పాఠశాల స్థాయిలో 6.18 పైసలు, ఉన్నత పాఠశాల బాలలకు 8.18 పైసలు ప్రభుత్వం వెచ్చిస్తుంది.



రెంజల్ ఉన్నత పాఠశాల ఆవరణలో మంటను వెలిగించేందుకు ప్రయాస పడుతున్న నిర్వాహకుడు

వసుతులు లేక వెతలు

భోజన తయారీకి అనుగుణంగా మధ్యాహ్న వంటశాలలు ఏర్పాటు చేయలేదు. వంటగ్యాస్ సౌకర్యం కరవై కట్టెల పొయ్యిలపైనే వండుతున్నారు. వర్షం పడినా, గాలి వీచినా మంట వెలగక ఇబ్బందులు పడుతూ భోజనాన్ని తయారు చేయాల్సిన పరిస్థితి నెలకొంది. పైగా ఎండుకట్టెలు దొరకడం కష్టంగా మారిందని వాపోతున్నారు. మరోపక్కన పొగతో కంటిచూపునకు ప్రమాదమని తెలిసినా గత్యంతరం లేక కట్టెల పొయ్యిలపైనే చేయాల్సి వస్తోంది.

మూడు నెలలుగా బిల్లుల జాడే లేదు

విద్యాసంవత్సరం ప్రారంభమై రెండు నెలలు గడుస్తున్నా నేటికీ బిల్లుల జాడ లేదు. గడిచిన విద్యా సంవత్సరం ఆఖరి నెల బిల్లు సైతం రావాల్సి ఉంది. వారానికి మూడు రోజులపాటు గుడ్డు ఇవ్వాల్సిన పరిస్థితిలో నిర్వాహకులు పప్పు, గుడ్డు, నూనె, కూరగాయల కోసం అప్పులు చేయాల్సిన వస్తోంది. నాలుగైదు నెలలకు కలిపి వచ్చే కమీషన్‌లో సగం అప్పుల వడ్డీలు కట్టడానికే సరిపోతోందని నిర్వాహకులు వాపోతున్నారు.

అప్పులు చేసి వండుతున్నాం



గత ఏప్రిల్ నెలతో కలిపి మూడు నెలల బిల్లులు రావాల్సి ఉంది. పప్పు, నూనెలు దుకాణాల్లో అప్పుపై తెస్తున్నాం. వారానికి మూడు సార్లు అందించాల్సిన గుడ్లు మాత్రం ఎప్పటికప్పుడు నగదు చెల్లించి కొనుగోలు చేయాలి. దీంతో అప్పు చేయాల్సిన పరిస్థితి ఉంది. దుకాణాల్లో అప్పులు పేరుకుపోవడంతో సరకులు ఇవ్వమంటున్నారు. మరోపక్కన వంటగ్యాస్ సౌకర్యం లేక కట్టెల పొయ్యి పైనే వంట చేస్తున్నాం. కళ్లలోకి పొగ వెళ్లి అనారోగ్యం పాలవుతున్నాం. వంటగ్యాస్ సౌకర్యం కల్పించాలి.

- గంగామణి, నిర్వాహకురాలు

కళ్లకు గంతలతో నిరసన

బోధన్ పట్టణం, న్యూస్‌టుడే: బోధన్‌లోని గాంధీపార్కులో గురువారం ఏబీవీపీ కార్యకర్తలు కళ్లకు గంతలు కట్టుకుని నిరసన తెలిపారు. ఉపకార వేతనాల కోసం ఉద్యమించిన ఏబీవీపీ కార్యకర్తల అరెస్టులను నిరసిస్తూ వారు కళాశాలల బంద్ నిర్వహించారు. అనంతరం గాంధీ విగ్రహం వద్ద నిరసన ప్రదర్శన చేపట్టారు. ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడకుండా చేయూతనందించే కార్యక్రమాలు సక్రమంగా అ మలు చేయాలని డిమాండు చేశారు. పరిషత్ పట్టణాధ్యక్షుడు లక్ష్మణ్‌చౌహాన్, బాలాజీ, రాహుల్, హన్మంతరావు, మహేష్, నవీన్, మారుతి, శివకుమార్, రాజశేఖర్ పాల్గొన్నారు.

నవీపేట గ్రామీణం: విద్యారంగ సమస్యలపై ఏబీవీపీ చేపట్టిన చలో కలెక్టరేట్ సందర్భంగా విద్యార్థి సంఘం నేతలను అరెస్టులు చేయడంపై నిరసనగా నవీపేటలో గురువారం కళాశాలల బంద్ చేపట్టారు. ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కుషిపండిత్ మాట్లాడుతూ.. విద్యార్థి సంఘం ప్రతినిధులను అరెస్టు చేయడం శోచనీయమన్నారు. స్థానిక ఆదర్శ, నవోదయ జూనియర్, మేధా డిగ్రీ కళాశాలను నాయకులు మూసివేయించారు. కార్యక్రమంలో నాయకులు నిఖిల్ రెడ్డి, విక్రమ్‌గౌడ్, శ్రీనివాస్, భరత్, శేఖర్ పాల్గొన్నారు.



కళ్లకు గంతలతో నిరసన తెలుపుతున్న విద్యార్థులు

మొక్కలు పారవేయడంపై ఎంపీడీవో ఆగ్రహం

ఈనాడు కథనానికి స్పందన

ఎడపల్లి, న్యూస్‌టుడే: మండల కేంద్రంలోని 9వ వార్డులో హరితహారం మొక్కలు సుమారు రెండు వేల వరకు పారవేయడంపై ఎంపీడీవో రాజేశ్వర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం 'ఈనాడు' మినీలో హరిత హారం.. ఉదాసీనం శీర్షికన వచ్చిన వార్తపై ఆయన స్పందించారు. ఏపీవో సాయిబాబా, క్షేత్రసహాయకురాలు సుచరిత, ఐకేపీ సీసీ రషీద్‌లతో మొక్కలు పారవేసిన ప్రాంతాన్ని సందర్శించారు. వాటిల్లో బాగున్న వంద మొక్కలను చుట్టు పక్కల ఇళ్ల వారికి అందించాలని ఆదేశించారు. ఇందుకు బాధ్యులైన ఐకేపీ సీసీపై చర్యలకు ఉన్నతాధికారులకు సిఫార్సు చేస్తామని ఎంపీడీవో రాజేశ్వర్ తెలిపారు.



పడేసిన మొక్కలను పరిశీలిస్తున్న ఎంపీడీవో, ఏపీవో

పోచంపాడ్‌కు తరలిన తెరాస శ్రేణులు



సాలూర నుంచి పోచంపాడ్‌కు తరలుతున్న తెరాస శ్రేణులు

నవీపేట..



జానకంపేట..



రెంజల్‌లో..

బోధన్

రాయితీ గొర్రెల మృతి

రెంజల్: రాయితీపై ప్రభుత్వం కుర్మ, గొల్లలకు అందిస్తున్న గొర్రెలు ఇంటికి చేరుకునే లోపే రవాణా సమయంలో మృత్యువాత పడ్డాయి. రెంజల్ మండల కేంద్రానికి చెందిన 20 మంది లబ్ధిదారులకు అందించేందుకు పశుసంవర్ధకశాఖ ద్వారా గత సోమవారం 221 గొర్రెలను అనంతపురంలో కొనుగోలు చేశారు. గురువారం వాటిని లబ్ధిదారులు లారీల్లో రెంజల్‌కు తీసుకొచ్చారు. సరైన మేత లేక, వైద్యసేవలు కరవై రవాణా సమయంలోనే నాలుగు గొర్రెలు మృత్యువాత పడ్డాయి. ఒక్కో గొర్రె విలువ రూ.5 వేల వరకు ఉండగా లబ్ధిదారులకు రూ.20 వేల వరకు నష్టం వాటిల్లింది. వాతావరణం తట్టుకోలేక మరికొన్ని గొర్రెలు అనారోగ్యం పాలయ్యాయని లబ్ధిదారులు వాపోతున్నారు.

నులిపురుగుల నివారణ మాత్రల పంపిణీ

నవీపేట గ్రామీణం, న్యూస్‌టుడే: జాతీయ నులి పురుగుల నివారణ దినం సందర్భంగా గురువారం స్థానిక బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థినులకు నులిపురుగులను నియంత్రించే మాత్రలను వైద్యురాలు ప్రమిద అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. 1-19 ఏళ్ల వయస్సు ఉన్న పిల్లలందరిచే ఆల్బెండజోల్ మాత్ర తినిపించాలన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు అనురాధ, వైద్యుడు అరవింద్, వైద్య, ఆరోగ్యశాఖ సబ్ యూనిట్ అధికారి వెంకటేశ్వరరావు, పర్యవేక్షకురాలు పద్మావతి, శశికళ, ఏఎన్ఎం జీవమ్మ పాల్గొన్నారు.



బాలికకు మాత్ర తినిపిస్తున్న వైద్యురాలు ప్రమిద

ఎడపల్లి: మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లలకు నులిపురుగుల నివారణ మాత్రలు వేశారు. మండల కేంద్రంలోని తొమ్మిది అంగన్‌వాడీ కేంద్రాల్లో వీటిని పంపిణీ చేశారు.



ఎడపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో..

బోధన్ గ్రామీణం: మండలంలోని ఆచన్‌పల్లి ప్రాథమిక పాఠశాలలో అధికారులు విద్యార్థులకు నులిపురుగుల నివారణ మాత్రల పంపిణీని చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో వీటిని విద్యార్థులకు అందించి మింగించారు. ఎంపీడీవో మల్లారెడ్డి, ఎంఈవో శాంతకుమారి, సర్పంచి వీరభద్రరావు, ఎంపీటీసీ సభ్యురాలు సురేందర్‌గౌడ్, ఆరోగ్య పర్యవేక్షకులు రకీందర్, హెచ్ఎం చంద్రశేఖర్, ఏఎన్ఎం జ్యోతి కృష్ణవేణి, సువర్ణ తదితరులు పాల్గొన్నారు.



ఆచన్‌పల్లి ప్రాథమిక పాఠశాలలో మాత్రలు వేస్తున్న అధికారులు

నవీపేట సమాచారం

నవీపేట గ్రామీణం: మండలంలో 23.2 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైనట్లు నీటిపారుదల శాఖ ఏఈ శ్రీనివాస్ గురువారం తెలిపారు.

మహంతం, అభంగపట్నం(నవీపేట గ్రామీణం): మహంతం, అభంగపట్నం, నవీపేటలో గ్రామ మహిళా సంఘాల అధ్యక్షురాళ్లు ఎన్.విజయ, విజయ, ఇందిర ఆధ్వర్యంలో గురువారం సంఘ సమావేశం నిర్వహించారు. సీసీలు రాజారమేశ్, ప్రవీణ పాల్గొన్నారు.

నాడాపూర్(నవీపేట గ్రామీణం): మండలంలోని నాడాపూర్‌లో చేపట్టిన రెవెన్యూ దస్త్రాల సర్వే తీరును తహసీల్దారు అనిల్‌కుమార్ గురువారం పరిశీలించారు. సర్వే చేస్తున్న తీరును స్థానిక రైతులను ఆయన అడిగి తెలుసుకున్నారు.

ధర్మారం(నవీపేట గ్రామీణం): అనంతగిరి పరిధిలోని ధర్మారంలో పలు నీటి కుళాయిలకు గద్దెలు ఏర్పాటు చేయకపోవడంతో నీళ్లు పట్టుకోవడం ఇబ్బందిగా ఉందని పలువురు స్థానికులు ఆరోపిస్తున్నారు. అధికారులు తగిన చర్యలు చేపట్టాలన్నారు.

విద్యా సంస్థ దిష్టిబొమ్మ దహనం

బోధన్ పట్టణం: హైదరాబాద్‌లో విద్యార్థిని ఆత్మహత్య చేసుకున్న ఘటనకు కార్పొరేట్ విద్యా సంస్థల వైఖరే కారణమంటూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో కార్పొరేట్ విద్యా సంస్థల దిష్టిబొమ్మను దహనం చేశారు. అంబేడ్కర్ చౌరస్తాలో గురువారం నిరసన ప్రదర్శన నిర్వహించారు. ర్యాంకుల పేరిట విద్యార్థులపై తీవ్ర ఒత్తిడి పెంచుతుండటంతో విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని నాయకులు పేర్కొన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతమవుతున్నా ఇంటర్ బోర్డు స్పందించకపోవడం విమర్శలకు తావిస్తోందన్నారు. విడివిజన్ కార్యదర్శి సంజయ్, జీవన్, ప్రశాంత్, విజయ్‌సింగ్, నవీన్ పాల్గొన్నారు.

నేడు అవగాహన సదస్సు

సాటాపూర్(రెంజల్), న్యూస్‌టుడే: మండలంలోని సాటాపూర్ ఎస్‌బీఐ బ్యాంకు ఆధ్వర్యంలో శుక్రవారం ఖాతాదారులకు, రైతులకు అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు శాఖ మేనేజర్ రమేష్‌కుమార్ తెలిపారు. బ్యాంకులో పంటరుణాలు పొందిన రైతులు వడ్డీ రాయితీ పొందేందుకు రుణ చెల్లింపు పరిమితితోపాటు, ప్రభుత్వం కల్పిస్తున్న వివిధ పథకాలపై అవగాహన కల్పించనున్నట్లు ఆయన తెలిపారు. ఖాతాదారులు, రైతులు హాజరుకావాలని ఆయన కోరారు.

నిజాం షుగర్స్‌కు పునరుజ్జీవం కల్పించండి

బోధన్ పట్టణం, న్యూస్‌టుడే: నిజాం షుగర్స్‌కు పునరుజ్జీవం కల్పించి ఈ ప్రాంతానికి పూర్వ వైభవం తీసుకురావాలని అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర కార్యదర్శి ప్రభాకర్ డిమాండు చేశారు. గురువారం బోధన్‌లోని తాలూకా రైస్ మిల్లర్ల సంఘం భవనంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. శ్రీరాంసాగర్‌కు పునరుజ్జీవం కల్పించడానికి నిర్ణయించిన ప్రభుత్వం సింగూరు జలాలపై నిజామాబాద్ జిల్లా రైతాంగానికి ఉన్న హక్కు విషయంలోనూ పునరాలోచించాలన్నారు. నిజాంసాగర్ ప్రాజెక్టుకు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌గా సింగూరును నిర్మించారన్న సంగతి విస్మరించరాదన్నారు. నిజాం షుగర్స్‌ను స్వాధీనం చేసుకుని ప్రభుత్వమే నడిపించాలని డిమాండు చేశారు. రైతులకు న్యాయం చేయాలనుకునే సర్కారు స్వామినాథ్ సిఫార్సులు అమలు చేయాలన్నారు. తెలంగాణ ఉద్యమ కేసులు ఉపసంహరించినట్లు చెబుతున్నా బోధన్‌లో మాత్రం ఇంకా కొనసాగుతున్నాయని తెలిపారు. సమావేశంలో సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ సబ్ డివిజన్ కార్యదర్శి మల్లేష్, అనుబంధ సంఘాల నాయకులు సుల్తాన్, సాయిలు, పోశెట్టి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ప్రభాకర్

పద్మాశాలీ సంఘం అధ్యక్షుడిగా నర్సయ్య



నవీపేట గ్రామీణం, న్యూస్‌టుడే: మండల కేంద్రంలోని మార్కండేయ మందిరంలో బుధవారం రాత్రి నిర్వహించిన సమావేశంలో నవీపేట పద్మాశాలీ సంఘం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా లోకం నర్సయ్య, ఉపాధ్యక్షులుగా గంజి సాయన్న, మ్యాక లక్ష్మణ్, మ్యాతరి నర్సయ్య, ఆడెపు గంగాధర్, ప్రధాన కార్యదర్శిగా వి.గంగాకిషన్, కోశాధికారిగా పి.శ్రీనివాస్, సహాయ కార్యదర్శులుగా రవి, చందు, శ్రీనివాస్, మారుతి, నిర్వహణ కార్యదర్శిగా లక్ష్మణ్‌తోపాటు నలుగురు చొప్పున కార్యవర్గ సభ్యులు, సలహాదారులు ఏకగ్రీవంగా ఎంపికయ్యారు.

దోమల నివారణకు వినతి

బోధన్ పట్టణం: బోధన్ పట్టణంలో నానాటికీ పెరిగిపోతున్న దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని బోధన్ పోస్టాఫీసు ప్రాంత ప్రజలు గురువారం మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం ఇచ్చారు. వర్షాలతో వార్డుల్లో మురుగు గుంతలు అధికమై దోమల బెడద తీవ్రమైందని పేర్కొన్నారు. తక్షణమే దోమల నివారణ మందు పిచికారి చేయించాలని విజ్ఞప్తి చేసిన వారిలో శివ, లింగేష్, రాజు, సతీష్, గంగాధర్, శివప్రసాద్, రాము ఉన్నారు.



కమిషనర్‌కు వినతిపత్రం అందజేస్తున్న స్థానికులు

పాత పెన్షన్‌తోనే చింత లేని జీవితం

బోధన్ పట్టణం, న్యూస్‌టుడే: పాత పెన్షన్ విధానంతోనే ఉద్యోగి, వారి కుటుంబం చింత లేని జీవితం గడపగలదని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ నినదించింది. బోధన్ తహసీల్దార్ కార్యాలయం ఎదుట గురువారం మధ్యాహ్నం భోజన విరామ సమయంలో సీపీఎస్ రద్దు కోసం ధర్నా చేపట్టారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులకు అన్యాయం చేసే సీపీఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండు చేశారు. ఇప్పటికే పలుమార్లు ప్రభుత్వాలకు విజ్ఞప్తులు చేస్తున్నా చలనం లేదని పేర్కొన్నారు. ఇప్పటికే సీపీఎస్ విధానంలో పదవీ విరమణ పొందిన, మరణించిన ఉద్యోగ, ఉపాధ్యాయుల కుటుంబీకులు దుర్భరమైన జీవితం అనుభవిస్తున్నారని వాపోయారు. సెప్టెంబర్ 1న పెన్షన్ విద్రోహ దినంగా జిల్లా కేంద్రాల్లో ధర్నాలు చేపట్టాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ధర్నాలో యూటీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సత్యానంద్, డీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు విజయరామరాజు, టీపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ, సీపీఎస్ నాయకులు గంగారాం, హరికృష్ణ, డీటీఎఫ్ నాయకులు గంగారాం, బాలరాజు, శంతన్ పాల్గొన్నారు.

ప్రతిఒక్కరికి ఉపకార వేతనం అందాలి

బోధన్ పట్టణం, న్యూస్‌టుడే: ఏ విద్యార్థి నుంచి ఉపకార వేతనం అందలేదనే ఫిర్యాదు రాకూడదని జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి మోహన్‌రెడ్డి సూచించారు. బోధన్‌లో పోస్ట్‌మెట్రిక్ ఉపకార వేతనాల నవీకరణపై గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో పలు అంశాలపై ఆయన ఆరా తీశారు. దరఖాస్తు చేసుకున్న వారందరికీ ఉపకార వేతనాలు అందేలా చూడాలన్నారు. రెన్యూవల్‌కు అందరూ దరఖాస్తు చేసుకున్నారా లేదా అని పరిశీలించాలన్నారు. సాంకేతిక కారణాలతో ఆగిపోయిన వాటిని తమ దృష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తామని పేర్కొన్నారు. సమావేశంలో సహాయ అధికారి లియో పాల్గొన్నారు.

స్త్రీనిధి రుణాలు ఎక్కువగా అందించాలి

ఎడపల్లి, న్యూస్‌టుడే: మహిళా సంఘాలకు స్త్రీనిధి రుణాలు అధికంగా ఇచ్చి ప్రోత్సహించాలని ఐకేపీ ఏరియా సమన్వయకర్త రాచయ్య సూచించారు. గురువారం కార్యాలయంలో గ్రామ సీఏలు, సీసీలతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. దుబ్బాతండా, పోచారం, ఒడ్డాపల్లి, కుర్నాపల్లి, గ్రామాల్లో రికవరీ తక్కువగా ఉన్నాయన్నారు. బ్యాంకర్లు రుణాలు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నారని గ్రామాల్లో సీఏలు, సీసీలు విధిగా గ్రామాలు తిరిగి మహిళా సంఘాలకు తగు సూచనలు ఇవ్వాలన్నారు. సమావేశంలో ఏపీఎం సాయిలు, ప్రవీణ్, సీసీలు పాండురంగం, ప్రవీణ్ కుమార్, సంజీవ్ తదితరులు ఉన్నారు.

శివాజీ విగ్రహానికి క్షీరాభిషేకం

కామారెడ్డి పట్టణం, న్యూస్‌టుడే: రాష్ట్ర రాజధానిలో రామంతపూర్‌లో శివాజీ విగ్రహాన్ని అవమానించిన వారిని శిక్షించాలని డిమాండు చేస్తూ గురువారం జిల్లా కేంద్రంలో ఆర్యక్షత్రీయ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. అశోక్‌నగర్‌లో ఛత్రపతి విగ్రహానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షుడు ఆనంద్‌రావు మాట్లాడుతూ.. హిందూ సామ్రాజ్య స్థాపకుడిని అవమానించడం హేయమైన చర్యగా పేర్కొన్నారు. సదరు వ్యక్తులను గుర్తించి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రతినిధులు రాజశేఖర్‌రావు, భుజంగ్‌రావు, నాగేశ్వర్‌రావు, సుధాకర్, భీంరావు, దత్తాత్రి, సంజీవరావు, రవీందర్‌రావు తదితరులు పాల్గొన్నారు.



జిల్లాకేంద్రంలో శివాజీ విగ్రహానికి క్షీరాభిషేకం చేస్తున్న ఆర్యక్షత్రియ ఉద్యోగుల సంఘం ప్రతినిధులు

విమోచన దినం అధికారికంగా నిర్వహించాలి

మద్నూర్, న్యూస్‌టుడే: సెప్టెంబరు 17న తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని భాజపా జిల్లా ఉపాధ్యక్షుడు మాధవ్‌రావుపాటిల్ డిమాండ్ చేశారు. గురువారం మద్నూర్‌లో భాజపా మండల కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా సాగిన ఆ సమర చరిత్రను కార్యకర్తలకు గుర్తుచేశారు. అంతటి ప్రత్యేకమైన దినంపై ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందన్నారు. ఈ ఏడాదైనా అధికారికంగా నిర్వహించాలన్నారు. ప్రభుత్వం నిర్వహించకపోతే భాజపా ఆధ్వర్యంలో గ్రామ గ్రామాన విమోచన దినం నిర్వహిస్తామన్నారు. ఆ రోజు భాజపా జాతీయ అధ్యక్షుడు అమిత్‌షా కూడ తెలంగాణకు వస్తారని తెలియజేశారు. తహసీల్దార్ కార్యాలయానికి వచ్చి నాయబ్ తహసీల్దార్ ప్రమోద్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సమావేశంలో సీనియర్ నాయకులు కంశెట్టి శ్రీనివాస్, పుల్కల్ సాయిలు, భాజపా మండల అధ్యక్షుడు మహేష్ తదితరులు ఉన్నారు.



కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న భాజపా జిల్లా ఉపాధ్యక్షుడు

ఆచరిస్తేనే ఆరోగ్యం

జిల్లా పాలనాధికారి సత్యనారాయణ



చిన్నారులకు నులిపురుగుల నిర్మూలన మాత్రలను వేస్తున్న జిల్లా పాలనాధికారి సత్యనారాయణ

కామారెడ్డి పట్టణం, న్యూస్‌టుడే: పిల్లలందనూ ఆరోగ్యంగా ఉన్నప్పుడే విద్య తదితర రంగాల్లో రాణించే అవకాశం ఉందని జిల్లా పాలనాధికారి సత్యనారాయణ అన్నారు. గురువారం జిల్లాకేంద్రంలో జాతీయ నులిపురుగుల దినం సందర్భంగా పిల్లలకు మాత్రల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా పాలనాధికారి మాట్లాడుతూ.. ఏటా రెండు సార్లు ఆల్బెండజోల్ మాత్రలు వేసుకోవాలన్నారు. పిల్లల రక్తహీనతకు అడ్డుకట్ట వేసేందుకు మాత్రలు వేసుకుంటే ఉత్తమమన్నారు. మంచి పోషకాహారం తీసుకుని ఆరోగ్యంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారిణి మధుశ్రీ, జిల్లా విద్యాశాఖాధికారి మదన్‌మోహన్, వైద్యాధికారులు రవీందర్‌గౌడ్, చంద్రశేఖర్, ఆరోగ్య మార్గదర్శకుడు సంజీవరెడ్డి, అంబేద్కర్‌నగర్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శివనాగేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

ఆర్డీవో కార్యాలయం ఎదుట ధర్నా



ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో ఆర్డీవో కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న చేస్తున్న విద్యార్థులు

కామారెడి పట్టణం, న్యూస్‌టుడే: రాజధానిలో కార్పొరేట్ విద్యాసంస్థల ఒత్తిడి కారణంగా విద్యార్థులు ఆత్మహత్యకు పాల్పడుతున్న ఘటనలపై చర్యతీసుకోవాలని డిమాండు చేస్తూ గురువారం ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో జిల్లాకేంద్రంలో ఆందోళనకు దిగారు. స్థానిక ఆర్డీవో కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. ఈ సందర్భంగా సంస్థ జిల్లా కార్యదర్శి అరుణ్‌కుమార్ మాట్లాడుతూ.. హైదరాబాద్ నగరంలో ఒక ప్రైవేటు కళాశాలలో విద్యార్థిని శ్రావ్య గౌడ్ ఆత్మహత్యకు పాల్పడిందన్నారు. యాజమాన్య వేధింపుల కారణంగా అఘాయిత్యానికి పాల్పడటం దారుణమన్నారు. మృతురాలి కుటుంబానికి రూ. 20 లక్షల పరిహారం చెల్లించాలని డిమాండు చేశారు. కార్యక్రమంలో నాయకులు సురేష్, రవి, ప్రభాకర్, శివ, నందు, అనిల్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

రాశివనానికి ఏర్పాట్లు పూర్తి

నాగిరెడ్డిపేట, న్యూస్‌టుడే: మండలంలోని మాల్తుమ్మెద వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాల స్థలంలో ఏర్పాటు చేస్తున్న రాశివనానికి ఏర్పాట్లు పూర్తయినట్లు జిల్లా వ్యవసాయ శాఖ అధికారి నాగేంద్రయ్య, జిల్లా ఉద్యాన శాఖ అధికారి శేఖర్ తెలిపారు. జిల్లా సరిహద్దు గ్రామం పోచారం ప్రాజెక్టు కట్టపై మొక్కలతో 'జిల్లాకు స్వాగతం' అని ఏర్పాటు చేస్తున్న పనులను పరిశీలించారు. రెండు రోజుల్లో పనులు పూర్తి చేయాలని ఎంపీడీవో రమేష్ నాయుడుకు ఆదేశించారు. అనంతరం మాల్తుమ్మెద వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాల స్థలంలో ఏర్పాటు చేస్తున్న రాశివనం సందర్శించారు. నాటిన మొక్కలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. కలెక్టర్ చేతుల మీదుగా రాశివనంలో తొలి మొక్క నాటించి కార్యక్రమం ప్రారంభించడం జరుగుతుందన్నారు. వారి వెంట ఏడీఏ వీరాస్వామి, ఎచ్‌వో మురళి, ఏవో విజయశేఖర్, ఆర్‌డబ్ల్యూఎస్ శాఖ ఏఈ నిఖిల్, ఏపీవో సక్కుబాయి, ఏపీఎం జగదీష్, టీఏలు, సీసీలు పాల్గొన్నారు.



పరిశీలిస్తున్న డీఏవో నాగేంద్రయ్య, ఉద్యానవనశాఖ జిల్లా అధికారి శేఖర్

సగం మంది ఉపాధ్యాయులు డుమ్మా

నిజాంసాగర్, న్యూస్‌టుడే: శ్రీరాంసాగర్ ప్రాజెక్టు వద్ద గురువారం ముఖ్యమంత్రి కేసీఆర్ తలపెట్టిన బహిరంగ సభకు ఆర్టీసీ బస్సులు వెళ్లడంతో ప్రభుత్వ పాఠశాలల్లో విధులు నిర్వహించే ఉపాధ్యాయులు సగం మంది విధులకు గైర్హాజరయ్యారు. సుమారు ప్రతి పాఠశాలలో ఒకటి నుంచి ఇద్దరు, ముగ్గురు వరకు ఉపాధ్యాయులు సెలవులో ఉన్నట్లు సిబ్బంది తెలిపారు. గురువారం మండలంలోని తున్కిపల్లి పాఠశాలను పరిశీలించగా ఏడుగురు ఉపాధ్యాయులకు ముగ్గురు మాత్రమే విధులు నిర్వహించారు. మిగిలిన వారందరు సెలవులో ఉన్నారు. ఉపాధ్యాయులు లేకపోవడంతో విద్యార్థులు పాఠశాల ఆవరణలో ఆడుకుంటూ కనిపించారు.


ముఖ్యమంత్రిని సన్మానిస్తున్న డీఎస్


ప్రాజెక్టు మ్యాప్‌ను పరిశీలిస్తున్న ఈటల


కటౌట్ ఎక్కి నిరసన తెలుపుతూ...

జలన సంబురం

(మొదటి పేజీ తరువాయి) ఎస్సారెస్పీ జలాశయం నిర్మాణం కారణంగా ఉమ్మడి నిజామాబాద్, ఆదిలాబాద్ జిల్లాల పరిధిలోని 101 గ్రామాల ప్రజలు భూములు కోల్పోయారు. పలు గ్రామాలు నీటమునిగాయి. వీరికి పరిహారం చెల్లింపునకు సంబంధించి దశాబ్దాల తరబడి సమస్య పరిష్కారం కాలేదు. కొందరు బాధితులు న్యాయస్థానాల్లో కేసులు వేసి పోరాటం చేస్తున్నారు. ఇటు ఆర్మూరు, బాల్కొండ, అటు నిర్మల్ నియోజకవర్గాల్లో నేతలకు ఈ అంశం ఎన్నికల్లో ప్రధాన హామీగా ఉపయోగపడుతోంది. ఈ అంశంపై బహిరంగసభలో మాట్లాడతారని బాధితులు భావించారు. ప్రస్తావనకు రాకపోవడం నిరుత్సాహానికి గురయ్యారు.

సమన్వయ లోపంతో ట్రాఫిక్ కష్టాలు

వరంగల్, కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి జిల్లాల నుంచి రైతులు, తెరాస అభిమానులు భారీ సంఖ్యలో బస్సుల్లో తరలొచ్చారు. వేల సంఖ్యలో వాహనాలు రావడంతో మధ్యాహ్నం 12 గంటలకే బాల్కొండ నుంచి పోచంపాడు వరకు 12 కి.మీ మేర ట్రాఫిక్ నిలిచి పోయింది. దూర ప్రాంతాల నుంచి వచ్చే వారికి సభా వేదిక, సమయంపై స్పష్టత లేకపోవడంతో పలు వాహనాలను జాతీయ రహదారి పక్కనే ఆపేశారు. జలాశయం ఆనకట్ట వద్ద కార్యక్రమం ఉంటుందని భావించి వెళ్లిపోయారు. దీంతో వాహనాలు ఎక్కడపడితే అక్కడే ఉండటంతో ట్రాఫిక్ స్తంభించి వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. వీటిని తొలగించాలన్నా డ్రైవర్లు అందుబాటులో లేకుండా జలాశయం కట్టపైకి వెళ్లడంతో సమస్య తీవ్రరూపం దాల్చింది. పోలీసులు భారీ సంఖ్యంలో బందోబస్తుకు వచ్చినా పోచంపాడు, పరిసర ప్రాంతాల పైనే కన్నేశారు తప్ప, జాతీయ రహదారిపై రద్దీ నియంత్రణపై దృష్టి సారించక పోవడంతో ఈ పరిస్థితి నెలకొంది. ముఖ్యమంత్రి వెళ్లిపోగానే వాహనాల రద్దీ నియంత్రణను విస్మరించిన పోలీసులు ఎవరి దారిన వారు వెళ్లిపోయారు. దీంతో వేల సంఖ్యలో వచ్చిన వాహనాలను నియంత్రించే వారు లేక తీవ్ర ఇబ్బందులు చవిచూడాల్సి వచ్చింది.

ప్రాజెక్టు అధికారులకు ఆదేశాలు

● ప్రాజెక్టు ఆనకట్టపై గుంతల రోడ్లు సరిచేయాలని, వీధిదీపాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ● ప్రాజెక్టు వద్ద నూతనంగా విశ్రాంతి గృహం నిర్మాణానికి చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ● ప్రాజెక్టు పరిసరాలను పర్యాటక ప్రదేశాలుగా తీర్చిదిద్దాలని అధికారులను ఆదేశించారు.

ముఖ్యమంత్రి పర్యటన ముఖ్యాంశాలు

జాతీయ రహదారిపై నిలిచిన వాహనాలు



★ ఫైలాన్ సమీపంలో ఉప ముఖ్యమంత్రి మహమూద్ అలీ, మంత్రులు హరీష్‌రావు, ఈటల రాజేందర్, ఇంద్రకరణ్‌రెడ్డి, పలువురు ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ముఖ్యమంత్రి కేసీఆర్‌కు స్వాగతం పలికారు. పుష్పగుచ్ఛాలు, శాలువాలతో సన్మానించారు.

★ ముఖ్యమంత్రి ఫైలాన్‌వద్దకు వచ్చేదాకా రాజ్యసభ సభ్యుడు డి.శ్రీనివాస్ ఒక్కరే ఫైలాన్ సమీపంలో కుర్చీ వేసుకొని కూర్చున్నారు. ముఖ్యమంత్రి ఫైలాన్‌వద్దకు రాగానే ఆయన వెళ్లి పట్టు శాలువాతో సత్కరించారు.

★ ముఖ్యమంత్రి సభావేదికపైకి రావడానికి ముందే ఉప ముఖ్యమంత్రులు, మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు వేదికపైకి వచ్చారు. ఎంపీ కవిత ప్రజలకు, ప్రత్యేకించి మహిళలకు అభివాదం చేశారు.

★ ఫైలాన్‌వద్దకు ఎంపీలు కవిత, బీబీపాటిల్, వినోద్‌కుమార్, విప్ గంప గోవర్ధన్, ఎమ్మెల్యేలు జీవన్‌రెడ్డి, బాజిరెడ్డి గోవర్ధన్, షకీల్ అహ్మద్, హన్మంత్‌షిండే, గణేష్‌గుప్తా తదితరులు వచ్చారు.

★ శ్రీరాంసాగర్ ప్రాజెక్టు పునరుజ్జీవ పథకానికి సంబంధించి అధికారులు ఫైలాన్ సమీపంలో పలు చిత్రాలు, పటాలతో ప్రదర్శనను ఏర్పాటు చేశారు. మంత్రులు ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఆ ప్రదర్శనను ఆసక్తిగా తిలకించారు.

★ పోచంపాడు సభకు వచ్చిన వారిలో దాదాపు సగం మంది శ్రీరాంసాగర్ ప్రాజెక్టుపైకి వెళ్లి జలాశయాన్ని, గేట్లను పరిశీలించారు. కొంత మంది వరదకాలువ హెడ్‌రెగ్యులేటర్‌వద్దకు వెళ్లి ఫైలాన్ను చూశారు.

సభావేదిక పక్కనే కళాకారుల ఆటపాట కోసం ప్రత్యేక వేదిక ఏర్పాటు చేశారు. తెలంగాణ సాంస్కృతిక సారథి రసమయి బాలకిషన్ ఆధ్వర్యంలో కళాకారుల బృందం తమ ఆటపాటతో సందడి చేశారు. ఆయన తెలంగాణ యాసలో మాట్లాడుతూ తాను ఎమ్మెల్యేను అయినా అలాగే ఉన్నానని, మారలేదని, మారబోనని పేర్కొన్నారు.

★ సీఎం సభావేదికపైకి రావడానికి ముందు ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి వేదికపైకి వచ్చి అటూ ఇటూ తిరుగుతూ హడావిడిగా కనిపించారు. సభికులవైపు వేలు చూపిస్తూ బాల్క సుమన్‌తో ఏదో మాట్లాడారు.

ఫైలాన్‌వద్దకు ముఖ్యమంత్రి రావడానికి ముందు ఎంపీ కవిత అక్కడకు వచ్చారు. పలు టీవీఛానళ్లతో లైవ్‌లో మాట్లాడిన అనంతరం మీడియా ప్రతినిధులతో ఆమె ఫైలాన్‌వద్ద ఫొటో దిగారు. సెల్ఫీలు తీసుకున్నారు. మీడియా ప్రతినిధులు ఆమెతో ఫొటోలు దిగడానికి, సెల్ఫీలు తీసుకోడానికి పోటీపడ్డారు.

★ ముఖ్యమంత్రి సభావేదిక మినహా ఎక్కడా చలువ పందిళ్లు ఏర్పాటుచేయకపోవడంతో ప్రజలు ప్రతినిధులు ఎండలో ఇబ్బందిపడ్డారు. ప్రజలు చెట్లు, కటౌట్ల నీడలో కూర్చున్నారు. వేదికకు కుడిపైపున చెట్ల నీడలో కూర్చున్న ప్రజలు వేదిక ముందుకు రావాలని ఎంపీ సుమన్, ఎమ్మెల్యే, తెలంగాణ సాంస్కృతిక సారథి రసమయి బాలకిషన్, తెరాస జిల్లా అధ్యక్షుడు ఈగ గంగారెడ్డి పదేపదే విజ్ఞప్తిచేశారు.

★ ముఖ్యమంత్రి కేసీఆర్ వెళ్లిపోయిన గంటన్నర తర్వాత కూడా కరీంనగర్, వరంగల్ జిల్లాల నుంచి బస్సులు పోచంపాడుకు రావడం కనిపించింది.

★ దూరప్రాంతాల నుంచి పోచంపాడ్ సభకు బస్సుల్లో, ఇతర వాహనాల్లో వస్తున్న వారిలో చాలా మంది రోడ్లపక్కన ఆగి, చెట్లకింద పులిహోర, ఇతర ఆహారపదార్థాలు భుజించి కొద్దిసేపు సేద దీరారు. పలుచోట్ల 44వ జాతీయరహదారికి ఇరువైపులా ప్రజలు గుంపులుగా నిలబడి సేదదీరడం కనిపించింది.

★ సభకు మధ్యాహ్నం ఒకేసారి పెద్ద సంఖ్యలో బస్సులు, ఇతర వాహనాలు రావడంతో జాతీయ రహదారిపై ట్రాఫిక్కు తీవ్ర అంతరాయం కలిగింది. రహదారిపై వాహనాలు గంటలతరబడి బారులుతీరి నిలిచిపోయాయి. వాహనాల్లో వచ్చిన ప్రజలు కిందకు దిగి సమీపంలోని దాబాలు, హోటళ్లలో ఛాయ్‌తాగుతూ గడిపారు.

★ సభ ముగిసిన తర్వాత కూడా వాహనాలు, ప్రజలు వెళ్లడం కష్టంగా మారింది.

రుణాగోస

(మొదటి పేజీ తరువాయి) ప్రకారం పట్టాపుస్తకాలున్నాయి. అయితే రెవెన్యూశాఖ కొన్ని నెలలుగా దస్త్రాలను ఆన్‌లైన్ చేస్తోంది. రైతులే నేరుగా వెళ్లి గ్రామ రెవెన్యూ అధికారి నుంచి పహాణీ రాసుకుని, ఆధార్ నంబరు, బ్యాంకు ఖాతా నకలు జత చేస్తే ఆన్‌లైన్ జరుగుతోంది. అయితే ఇప్పటివరకు సగం మంది రైతుల పట్టాలు కూడా ఆన్‌లైన్‌లో నమోదు కాలేదు. రైతులను చైతన్యం చేయకపోవడంతో పంట రుణాల కోసం బ్యాంకులకు వెళితే అప్పుడు ఆన్‌లైన్ సంగతి తెలుస్తోంది. కానీ గ్రామ రెవెన్యూ అధికారులు స్థానికంగా గ్రామాల్లో ఉండకపోవడం, ఇతరత్రా సర్వేల పనులుండటంతో పహాణీ రాసుకోవడం, తహసీల్దార్ కార్యాలయాల చుట్టూ వారం పది రోజులు తిరిగితే తప్ప పనికావటం లేదు. అందులో కూడా దస్త్రాలు అస్తవ్యస్తంగా ఉండడంతో రైతులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. గతంలో పనిచేసిన వీఆర్వోలు చేతి తడిపితే చాలు రికార్డులు తారుమారు చేసి రైతుల జీవితాలతో చెలగాటమాడుకున్నారు. ఇది ఇప్పుడు పంటరుణంపై తీవ్ర ప్రభావం చూపుతోంది.

పక్కాగా ఉంటేనే...

జిల్లాలో 33 బ్యాంకులకు సంబంధించి 255 శాఖల ద్వారా పంట రుణాల ప్రక్రియ జరుగుతోంది. అయితే ఇప్పటివరకు ప్రభుత్వరంగ జాతీయ బ్యాంకుల ద్వారా కేవలం రూ. 510 కోట్ల రుణాలు మాత్రమే ఇచ్చారు. గ్రామీణ బ్యాంకులు 45 శాతం, ప్రైవేటు బ్యాంకులు 59శాతం, సహకార బ్యాంకులు 71 శాతం రుణాలిచ్చాయి. అయితే ఆన్‌లైన్ రికార్డులన్నీ పక్కాగా ఉంటేనే రైతుకు పంటరుణం అందుతోంది. కొన్ని బ్యాంకులైతే ఆన్‌లైన్ పహాణీతో పాటు రిజిస్ట్రేషన్ శాఖ నుంచి ఈసీ, 1బీ, పట్టాదారు పాసుపుస్తకం, స్టాంపు పేపర్‌తో అఫిడవిట్ కూడా జత చేయాలని కోరుతున్నట్లు రైతులు చెబుతున్నారు. అదేవిధంగా పంటరుణాలు ఎకరానికి వరి పోలమైతే రూ. 30 వేల వరకు రుణం ఇవ్వవచ్చు. ఇలా ఒక్కో పంటకు ఒక్కో విధంగా రుణపరిమితిని బ్యాంకర్ల సమితి ఖరారు చేసింది. కానీ కొన్ని బ్యాంకులు రైతులకు భూమి ఎంత ఎక్కువ ఉన్నా గరిష్ఠంగా రూ. 1.50 లక్షలు మాత్రమే రుణాలిస్తున్నాయి. మరికొన్ని బ్యాంకులైతే రూ. లక్ష దాటి పంట రుణం ఇచ్చే పరిస్థితి లేదు. ముఖ్యంగా ప్రభుత్వరంగ జాతీయ బ్యాంకుల్లోనే రైతులకు ఈ నిబంధన కొరివి పెట్టడం సాగుకు విఘాతంగా ఏర్పడుతోంది. దీంతో చాలా మంది రైతులు ప్రైవేటు బ్యాంకుల వైపుగానీ, లేదంటే వడ్డీ వ్యాపారుల వద్ద అప్పులు చేసి సాగు చేసుకోవలసి వస్తోంది. గతంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ గరిష్ఠంగా రైతుకు రూ. 1 లక్ష నుంచి రూ. 3 లక్షల వరకు కూడా పంట రుణాలిచ్చే వారు. కానీ ఇటీవల స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో విలీనం తర్వాత ఈ పరిమితిని సగానికి కుదించినట్లు రైతులు చెబుతున్నారు. అదనంగా పంట రుణం కావాలంటే భూమిని తాకట్టు చేసుకోవాలని బ్యాంకర్లు సూచిస్తున్నారని, ఇంకా అధికవడ్డీ బారినపడే అవకాశం ఉండడంతో అటుగా ఆలోచించడం లేదని రైతులు వాపోతున్నారు.

నందిపేట మండలం వెల్మల్ గ్రామానికి చెందిన అల్లకొండ భూమేశ్వర్ ఈయన తను, తన కుటుంబసభ్యుల పేరుపై ఉన్న భూమి నుంచి పంట రుణం తీసుకోవాలని పది రోజులుగా తిరుగుతున్నారు. పట్టా, పహాణీలు ఆన్‌లైన్‌లో ఉంటేనే పంట రుణమిస్తామని బ్యాంకర్లు చెప్పడంతో రెవెన్యూ అధికారుల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. ఇప్పటికీ పని పూర్తికాలేదు. నందిపేట మండలం ఆంధ్రనగర్‌లోని కెనరా బ్యాంకులో భూమి ఎంత ఉన్నా.. ఓ రైతుకు గరిష్ఠంగా పంట పరిమితితో సంబంధం లేకుండా రూ. లక్ష మాత్రమే పంట రుణం అందిస్తున్నారు. మిగతా పెట్టుబడి కావాలంటే ప్రైవేటు వడ్డీ వ్యాపారుల వద్దకు వెళ్లాల్సి వస్తోంది.

ఇందల్వాయి మండలం ఎల్లారెడ్డిపల్లి గ్రామానికి చెందిన రాజుకు 8 ఎకరాల భూమి ఉంది. ఇందులో రెండు నెలల క్రితమే వరి పంట వేశారు. అప్పటి నుంచి పంట రుణం కోసం పడిగాపులు కాస్తున్నారు. ఆన్‌లైన్ పహాణీ ఈ రైతుకు ఇవ్వకపోవడంతో పంటరుణం రాలేదు. దీంతో బయట రూ. 50 వేల వరకు అప్పుచేసి నాట్లు పూర్తి చేశారు. మిగతా అవసరాలకు ప్రైవేటు ఫైనాన్స్‌ల పైనే ఆధార పడవలసి వస్తుందని ఆయన ఆందోళన చెందుతున్నారు.

పంట రుణాలు వేగవంతం చేయాలి

- సురేశ్‌రెడ్డి, లీడ్ బ్యాంకు మేనేజర్, నిజామాబాద్

ఖరీఫ్ పంట రుణ లక్ష్యాలను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించాం. జిల్లా పాలనాధికారిణి కూడా పలుమార్లు బ్యాంకర్లకు సూచించారు. పంట రుణ పరిమితిలో ఒక్కో బ్యాంకు ఒక్కో విధంగా వ్యవహరిస్తోంది. దీనిపై బ్యాంకర్ల సమావేశంలో చర్చిస్తాం. ఆన్‌లైన్ పహాణీలుంటే రికార్డు పక్కాగా ఉన్నట్లు భావిస్తాం. నకిలీ రుణాలకు చెక్ పెట్టడం సాధ్యమవుతుంది. పహాణీని వీఆర్వో, తహసీల్దార్ సంతకంతో ఉంటే పంట రుణం ఇవ్వాలని బ్యాంకు మేనేజర్లకు సూచించాం. జిల్లాలో ఇంకా మిగతా సగం పంట రుణాలు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటాం.




ఎస్సారెస్పీ ప్రాజెక్టుపైకి వెళ్తున్న ముఖ్యమంత్రి వాహన శ్రేణి



కరీంనగర్, మెదక్ జిల్లా నేతల మాటామంతి



వేదికపై వేములవాడ ఎమ్మెల్యే రమేష్, మంత్రి పద్మారావు, రాజ్యసభ సభ్యుడు కెప్టెన్ లక్ష్మీకాంతరావు, జహీరాబాద్ ఎంపీ బీబీపాటిల్



వేదికపై మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి, నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే గణేష్ గుప్తా, ఆర్మూర్ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి, రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్



సభా ప్రాంగణానికి వస్తున్న కరీంనగర్ ఎంపీ వినోద్, ఎమ్మెల్యే దయాకర్ రావు, వరంగల్ నేతలు

శ్రీరామ జనసాగరం

ఉత్తర తెలంగాణ జిల్లాల్లో 46 లక్షల ఎకరాల ఆయకట్టుకు నీరందించే లక్ష్యంతో చేపడుతున్న శ్రీరాంసాగర్ పునరుజ్జీవ పథకానికి గురువారం ముఖ్యమంత్రి కేసీఆర్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం పోచంపాడులో ఏర్పాటు చేసిన బహిరంగ సభకు ఉమ్మడి కరీంనగర్, ఆదిలాబాద్, వరంగల్, నల్గొండ, ఖమ్మం, నిజామాబాద్ తదితర జిల్లాల నుంచి రైతులు, తెరాస శ్రేణులు భారీగా తరలివచ్చారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రాజెక్టు ఆవశ్యకత గురించి వివరించారు. మేడిగడ్డ నుంచి రోజుకు రెండు టీఎంసీల నీరు ఎత్తిపోసి ఉత్తర తెలంగాణను సస్యశ్యామలం చేసితీరుతామని పేర్కొన్నారు. - ఈనాడు, నిజామాబాద్





వేదిక వద్ద ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరిస్తున్న హోం మంత్రి నాయిని



వేదిక వద్ద మంత్రి ఈటలతో ఎమ్మెల్సీ ఫరీదొద్దీన్



వీడియో చిత్రీకరిస్తున్న మంత్రి పోచారం



జుక్కల్, బోధన్ ఎమ్మెల్యేలు హన్మంత్ షిండే, షకీల్, నిజామాబాద్ జడ్పీ ఛైర్మన్ రాజు





ప్రదర్శనతో సభా ప్రాంగణానికి వస్తున్న మత్స్యకారులు



జాతీయ రహదారిపై నిలిచిన వాహనాలు



ఆకట్టుకున్న కళాకారుల ప్రదర్శన



పునరుజ్జీవ పథకం పైలాన్ ఇదే



ఎస్సారెస్పీ ప్రాజెక్టు వద్ద ...



వేదికపై ఎంపీ కవిత సెల్ఫీ



వరద కాలువ వద్ద ప్రత్యేక పూజలు



ఎమ్మెల్సీ రాజేశ్వర్‌రెడ్డి ఎంపీ బాల్క సుమన్ మాటామంతీ



నిజామాబాద్ పోలీస్ కమిషనర్ కార్తికేయ



ప్రభుత్వ విప్ కొప్పుల ఈశ్వర్‌తో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ సుధాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే కోనప్ప

జిల్లాలో గ్రామ పంచాయతీ పాలన అవినీతికి చిరునామగా మారింది. ఒక పక్క నేతలు సర్పంచి పీఠం ఎక్కి పంచాయతీ నిధులను మెక్కేస్తుంటే మరో పక్క పంచాయతీ కార్యదర్శులు కాసుదర్శులుగా మారుతున్నారు. ముడుపులు ఇచ్చే వారికి అనుకూలంగా మారిపోయి నిబంధలను తుంగలో తొక్కేస్తున్నారు. గ్రామాల్లో జరిగే అభివృద్ధి పనులు మొదలు కొని అక్రమంగా వెలిసే లేఅవుట్, ఇతరత్రా నిర్మాణాల విషయంలోనే వసూళ్లకు పాల్పడుతున్నారు. వారిశైలితో సామాన్యులు ఇబ్బందులు పడుతుండగా అక్రమార్కులు ఎంచక్కా పనులు చక్కబెట్టుకుంటున్నారు. జిల్లాలో గతేడాది కాలంగా 8 మంది గ్రామ కార్యదర్శులపై చర్యలు తీసుకోవడం పరిస్థితి తీవ్రతకు దర్పణం పడుతుంది. అయితే వీరిపై తదుపరి చర్యలు తీసుకోవటంలో ఉన్నతాధికారులు మీనమేషాలు లెక్కిస్తున్నారు. స.హ.చట్టం ద్వారా సేకరించిన వివరాలతో అవినీతి అక్రమాలతో సస్పెండు అయిన గ్రామ కార్యదర్శుల అవినీతి భాగోతంపై కథనం.

కాసుదర్శులపై కదలని దస్త్రం

☛ పంచాయతీ నిధుల పక్కదారిపై చర్యలు శూన్యం
☛ స.హ.చట్టం ద్వారా వెల్లడి

న్యూస్‌టుడే, వేల్పూర్

'బాల్కొండ మండల కేంద్రంలోని పంచాయతీ పరిధిలో అభివృద్ధి పనుల కోసం వచ్చిన గ్రాంట్లను నిబంధనల ప్రకారం ఖర్చు పెట్టకపోవడం, ఆక్రమిత స్థలాల్లో కొత్తగా వెంచర్లకు అనుమతులు ఇచ్చినట్లు జిల్లా అధికారుల విచారణలో తేలడంతో 2016-17 ఆర్థిక సంవత్సరంలో పంచాయతీ కార్యదర్శిగా పనిచేసిన రఘురామ్ సస్పెండు అయ్యారు'

వివిధ పనుల పేరుతో

గ్రామ పంచాయతీకి ఆర్థికసంఘం నిధులు, స్టేట్‌ఫైనాన్స్, ఎస్ఎఫ్‌సీ తలసరి గ్రాంటు, సాధరణ నిధుల ద్వారా పంచాయతీలకు ఆదాయం సమకూరుతుంది. వీటిని వివిధ అభివృద్ధి పనుల పేరుతో సర్పంచులు, కార్యదర్శుల సహకారంతో ఖర్చు పెడుతుంటారు. ఈ దశలో స్థానిక నేతలతో మిలాఖత్ అయి నిబంధనలు పాటించకుండా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు.

గ్రామాల్లో జనన, మరణ ధ్రువీకరణ పత్రాలను ఉన్నత అధికారుల పర్యవేక్షణలో పంచాయతీ కార్యదర్శులు జారీ చేస్తుంటారు. జనన, మరణ ధ్రువీకరణ పత్రాలు ఇచ్చే సమయంలో చాలా మంది రూ. 400 నుంచి రూ. 500 వసూలు చేస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. అలాగే మండల కేంద్రాల్లోని గ్రామపంచాయతీలు, మేజరు గ్రామపంచాయతీల్లో ప్రస్తుతం అధిక సంఖ్యలో వెంచర్లు వెలుస్తున్నాయి. స్థానికంగా ఉండే ప్రజాప్రతినిధులతో కలిసి ఉన్నత అధికారుల ఆదేశాలు పాటించకుండా తమకు తోచిన విధంగా అనుమతులు ఇచ్చేస్తున్నారు. ఈ తతంగంలో అందిన కాడికి దండుకుంటున్నారు. అలాగే ఆస్తిపన్ను వసూలు సందర్భంలో చేతివాటం ప్రదర్శిస్తున్నారు. ఈ విధంగా జిల్లాలో 2016-17 ఆర్థిక సంత్సరంలో ఎనిమిది మంది గ్రామకార్యదర్శులు సస్పెండు అయ్యారు.



బాల్కొండ మండల కేంద్రంలోని పంచాయతీ కార్యాలయం

సమాచార హక్కు ఈనాడు ముందడుగు

తదుపరి చర్యలపై మీనమేషాలు

2016-17 ఆర్థిక సంవత్సరంలో సస్పెండు అయిన ఎనిమిది మందిలో ఇద్దరు మాత్రమే నిధుల దుర్వినియోగం చేయలేదు. మిగతావారు నిధుల దుర్వినియోగం చేసినా కూడా ఎంత మొత్తంలో నిధులు దుర్వినియోగం చేశారనే వివరాలను అధికారులు ఇవ్వలేదు. అలాగే ఏడాదికాలంగా తదుపరి చర్యలు తీసుకునేందుకు దస్త్రం ముందుకు కదపటం లేదు. దుర్వినియోగం అయినా నిధులను రికవరీ చేయలేదు. చర్యలు తీసుకోకపోవడానికి గల కారణాలు అడిగితే దస్త్రం పురోగతిలో ఉందని సమాధానం ఇచ్చారు.

సస్పెండు అయిన గ్రామ కార్యదర్శి	గ్రామం	మండలం	అవినీతి అంశం
శంకరయ్య	నందిపేట్	నందిపేట్	నిబంధనలు పాటించకుండా నిధులు ఖర్చు చేయుట
హన్మంత్‌రావు	మోర్తాడ్	మోర్తాడ్	;;; ;;; ;;;
రఘురామ్	బాల్కొండ	బాల్కొండ	;;; ;;; ;;;
రూప్‌సింగ్	నందిపేట్	నందిపేట	;;; ;;; ;;;
గంగా కిషన్	అభంగపట్నం	నవీపేట్	;;; ;;; ;;;
నాగేంద్రప్ప	చౌట్‌పల్లి	కమ్మర్‌పల్లి	విధుల్లో నిర్లక్ష్యం.
మధురిమ	గుండారాం	నిజామాబాద్	నిబంధనలకు విరుద్ధంగా ప్రహరీ నిర్మాణం
సదావ్	పాంగ్రా	నిజామాబాద్	;;; ;;; ;;;

సర్పంచుల చెక్‌పవర్ రద్దు..

గత ఆర్థిక సంవత్సరంలో నిజామాబాద్ జిల్లాలో 11 మంది సర్పంచుల చెక్‌పవర్ రద్దు చేశారు. ఈ వ్యవహారంలో కార్యదర్శుల సహాయ సహకారాలు కచ్చితంగా ఉంటాయి. నాలుగు గ్రామాల్లో సర్పంచుల చెక్ పవర్ రద్దుతో పాటు గ్రామకార్యదర్శులను సస్పెండు చేశారు. కానీ మిగతా ఏడు గ్రామాల్లో కార్యదర్శులకు ఎటువంటి మెమో కూడా జారీ చేయకపోవడం గమనార్హం. ఒక సర్పంచి నిధులు బ్యాంకు నుంచి డ్రా చేయాలంటే సర్పంచి సంతకంతో పాటు కార్యదర్శి, ఈవోపీఆర్డీ కౌంటర్ సంతకాలు కూడా అవసరం. ఈ తతంగం అంతా జరిగితేనే సర్పంచి డబ్బులు వాడుకునే అవకాశం ఉంటుంది. ఈ వ్యవహారంలో ఏ ఒక్కరు ఒప్పుకోకపోయినా సర్పంచులు డబ్బులు డ్రా చేయడం కష్టం. ఈ లెక్కన పంచాయతీలో పనులు చేయకుండా కాజేసిన డబ్బులో ఎంతోకొంత కార్యదర్శులకు ముట్టజెప్పి ఉంటారని, లేకుంటే కార్యదర్శి సంతకం ఎందుకు చేసేవారని వాదనలు ఉన్నాయి. దీని ప్రకారం సర్పంచి చెక్‌పవర్ రద్దు అయిన గ్రామాల కార్యదర్శులకు కూడా ఎంతోకొంత అవినీతిలో పాత్ర ఉందనే ఆరోపణలు ఉన్నాయి. కానీ అలాంటి వారికి ఎలాంటి అవినీతి మరకలు అంటకపోవడం కొసమెరుపు.

జిల్లాలో తెలంగాణ అమరవీరుల స్ఫూర్తి యాత్ర

నేడు రాజకీయ ఐకాస ఛైర్మన్ కోదండరాం రాక

కామారెడ్డి, న్యూస్‌టుడే: తెలంగాణ ఐకాస చేపట్టిన అమరవీరుల స్ఫూర్తి యాత్ర శుక్రవారం జిల్లాలో జరగనుంది. నాలుగో విడత యాత్రలో భాగంగా కామారెడ్డి, నిజామాబాద్ జిల్లాలో పర్యటిస్తున్నారు. శుక్రవారం కామారెడ్డి జిల్లాలోని నాలుగు నియోజకవర్గాల్లో సాగనుంది. రెండో రోజైన శనివారం నిజామాబాద్ జిల్లాలో ఉంటుంది. ఐకాస ఛైర్మన్ కోదండరాంతోపాటు పలువురు ప్రతినిధులు రానున్నారు. జిల్లా సరిహద్దు భిక్కనూరు మండలం బస్వాపూర్ వద్ద ఉదయం 9.30 గంటలకు ప్రారంభమైన యాత్ర.. రాత్రికి బాన్సువాడకు చేరుకుంటుంది. కామారెడ్డి జిల్లా కేంద్రంలో సభ ఉంటుంది. హౌజింగ్‌బోర్డు కాలనీ తెలంగాణ అమరవీరుల స్తూపం వద్ద నివాళులర్పిస్తారు. అక్కడి నుంచి ర్యాలీగా మున్సిపల్ కార్యాలయం వద్దకు చేరుకుంటుంది. అక్కడే సభలో కోదండరాంతో పాటు ముఖ్యనేతలు ప్రసంగిస్తారు. అనంతరం తాడ్వాయి, లింగంపేట, ఎల్లారెడ్డి, నిజాంసాగర్ మీదుగా బాన్సువాడకు చేరుకుంటుంది. ఆయా ప్రాంతాల్లో కోదండరాం వాహనంపై నుంచే ప్రసంగిస్తారు. యాత్ర విజయవంతానికి నాలుగైదు రోజులుగా జిల్లా, డివిజన్ ఐకాస ప్రతినిధులు, విద్యార్థి, ప్రజా సంఘాలు కసరత్తు చేశాయి.

జక్రాన్‌పల్లిలో కుమ్మరించిన వర్షం

నిజామాబాద్ వ్యవసాయం, న్యూస్‌టుడే: జిల్లాలో అక్కడక్కడ ఓ మోస్తారు వర్షాలు కరుస్తున్నాయి. జిల్లా సగటున గురువారం 11.7 మిల్లీమీటర్ల వర్షం నమోదైంది. అత్యధికంగా జక్రాన్‌పల్లి మండలంలో 47.6 మిల్లీమీటర్ల వర్షపాతం కురిసింది. అలాగే కమ్మర్‌పల్లిలో 39.6, మాక్లూర్‌లో 32, మోర్తాడ్, ఏర్గట్లలో 23.4, నవీపేటలో 23.2, రెంజల్‌లో 22.4, వర్ని, రుద్రూర్‌లో 20.4 మిల్లీమీటర్ల వర్షం పడింది. అయితే అత్యల్పంగా నందిపేట, బాల్కొండ, ముప్కాల్, ఏర్గట్ల, ఇందల్వాయి డిచ్‌పల్లి మండలాల్లో వర్షపాతం ఏమాత్రం నమోదు కాకపోవడం గమనార్హం. జిల్లాలో ఇంకా 24 మండలాల్లో సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదైంది. సగటున 35.1 మిల్లీమీటర్ల లోటు వర్షపాతం ఉందని అధికారులు వెల్లడించారు.

రోడ్డు ప్రమాద బాధితులకు మంత్రి పరామర్శ

నిజామాబాద్ అర్బన్, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి బహిరంగ సభకు వెళ్తున్న వారికి అంకాపూర్ వద్ద గురువారం ప్రమాదం జరిగి గాయపడటంతో చికిత్స నిమిత్తం జిల్లా ప్రభుత్వ జనరల్ ఆస్పత్రికి తీసుకొచ్చారు. గాయాలపాలైన వారిని మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి కార్యక్రమంలో అపశృతి చోటుచేసుకొని ఒకరు చనిపోవడం బాధాకరమన్నారు. ఆ కుటుంబాన్ని అన్నివిధాలా ఆదుకుంటామని స్పష్టం చేశారు. గాయాలపాలైన వారికి సైతం ఆదుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.



బాధితులను పరామర్శిస్తున్న మంత్రి పోచారం





రాయిపై తాబేలు... మోడుపై జిరాఫీ

ఈ చిత్రాలను చూశారా! చలనం లేని వస్తువులకు ప్రాణంపోసినట్లుగా ఉంది కదూ. భిక్కనూరు గురుకుల పాఠశాలలో ఒక వృక్షం గాలికి కూలిపోవడంతో వృథాగా మిగిలిన మోడును స్థానిక ఆర్ట్స్ ఉపాధ్యాయుడు జిరాఫీగా మలిచారు. అలాగే బండరాయికి రంగులు అద్ది తాబేలుగా తయారు చేశారు. - న్యూస్‌టుడే, భిక్కనూరు

సీఎం సభకు వెళుతూ రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

అంకాపూర్ (ఆర్మూర్ గ్రామీణం), శ్రీరాంసాగర్ ప్రాజెక్టులో గురువారం ముఖ్యమంత్రి కేసీఆర్ సభకు హాజరయ్యేందుకు వెళుతుండగా రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు, పోలీసులు తెలిసిన వివరాల ప్రకారం... వర్ని మండలం శంకోర గ్రామానికి చెందిన మలోవత్ చందర్(57) గురువారం శ్రీరాంసాగర్ ప్రాజెక్టు వద్ద పునరుజ్జీవ సభకు హాజరయ్యేందుకు బస్సులో గ్రామస్థులతో కలిసి బయలుదేరాడు. అంకాపూర్ గ్రామ శివారులోని లాలన వృద్ధాశ్రమం వద్దకు రాగానే బస్సును 63వ నంబరు జాతీయ రహదారి పక్కన ఆపి అందరూ మూత్ర విసర్జనకు కిందకు దిగి రోడ్డు పక్కన నడుస్తున్నారు. ఇంతలో నిజామాబాద్ నుంచి ఆర్మూర్ వైపు వేగంగా వస్తున్న లారీ వెనుక భాగంలోని రెండు టైర్లు ఊడిపోయాయి. అవి వేగంగా వచ్చి చందర్ తల కణత భాగంలో బలంగా తగలడంతో రక్తస్రావమైంది. ఈ ఘటనలో సమీపంలో ఉన్న గుగులోత్ శంకర్, మాహ్నయ్యతో పాటు కొందరికి గాయాలయ్యాయి. క్షతగాత్రులను 108 అంబులెన్స్‌లో నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ చందర్ మృతి చెందాడు. ఆయన కుమారుడు జయరాం ఆర్మూర్ పోలీసులకు ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



చందర్ మృతదేహం

ఏకరూపం మరిచారు..
కొలతలకే పరిమితం చేశారు...


ఇంటినుంచి తెచ్చిన దుస్తులతోనే విద్యార్థినిలు

గతేడాది నుంచి దుస్తుల సరఫరా నిలిపివేత

ఎస్సీ వసతిగృహం విద్యార్థుల అగచాట్లు

న్యూస్‌టుడే, బాన్సువాడ పట్టణం

జిల్లాలో ఎస్సీ విద్యార్థుల కోసం 31 వసతి గృహాలు న్నాయి. ఇందులో పదో తరగతి లోపు జనరల్ వసతి గృహాలు 26 ఉన్నాయి. ఇందులో మూడు విద్యార్థినుల కు, 23 బాలుర కోసం కొనసాగుతున్నాయి. ఈ 26 వసతిగృహాల్లో 2400 మంది విద్యార్థులు చదువుతు న్నారు. ఈ విద్యార్థులకు గత ఏడాది నాలుగు ఏకరూప దుస్తులను సరఫరా చేయలేదు. గత ఏడాది ఆగస్టులో ప్రతి విద్యార్థి నుంచి కొలతలు తీసుకుపోయారు. రేపు మాపు అంటూ అధికారులు కాలం వెళ్లదీస్తున్నారు.

కాస్మోటిక్ ఛార్జీల చెల్లింపులేవీ

దుస్తులు లేక విద్యార్థులు ఇబ్బంది పడుతుంటే కాస్మో టిక్ ఛార్జీలను ఈ ఏడాది ఇప్పటి వరకు ప్రభుత్వం మంజూరు చేయలేదు. ఏడో తరగతిలోపు విద్యార్థులకు రూ.55, ఎనిమిది నుంచి పదో తరగతిలోపు విద్యార్థులకు రూ.75 ప్రతి మాసం కాస్మోటిక్ ఛార్జీలను ఇవ్వాలి. వీటి తోపాటు చెప్పులు, బ్యాగులను ప్రతి ఏడాది ఇవ్వాల్సి ఉన్నా ఇప్పటికి విద్యార్థులకు చేరలేదు.

సంక్షేమ రంగానికి పెద్దపీట వేస్తున్నట్టు ఒకవైపు ప్రభుత్వం చెబుతున్నా.. ఆచర ణలో ఇందుకు విరుద్ధంగా ఉంది. ఏకరూప దుస్తులు లేవు..పాత చిరిగి పోయిన దుస్తులను విద్యార్థులు వేసు కొని పాఠశాలకు వెళ్తున్నారు. కాస్మోటిక్ ఛార్జీలు ఇవ్వడం లేదు..పెట్టెలు, ఇతర సామగ్రి సకాలంలో ఇవ్వడంలో పాత పద్ధతిని అధికారులు ఎవరూ ఇంకా మరచిపోవడంలేదు.. నిరుపేద విద్యార్థులకు ఏ ఆసరా లేక అవస్థలు పడుతున్నారు. ప్రతీ ఏటా వసతిగృ హాల్లో చదువుకుంటున్న విద్యార్థుల పరిస్థితి దయనీయంగా మారుతోంది. గత ఏడాది కొలతలు తీసుకపోయినా ఇంతవరకు విద్యార్థులకు దుస్తులను ఇవ్వలేదు. కనీసం ఈ ఏడాదైనా త్వరగా వస్తాయనుకుంటే రెండు మాసాలు పూర్త వుతున్నా ఎవరూ పట్టించుకోవడం లేదు.

ఏడాది నుంచి దుస్తులు ఇవ్వలేదు...

..బసంతి, పదో తరగతి, బాన్సువాడ వసతిగృహం విద్యార్థిని



గత ఏడాది నాలుగు రకాల దుస్తులు ఇవ్వాలి. వీటిని ఇప్పటి వరకు సరఫరా చేయలేదు. చాలా ఇబ్బందిగా ఉంది. చాలా మంది పేద విద్యార్థులు కావ డంతో మరింత ఇబ్బందిపడుతున్నారు. అధికారులు చొరవ చూపాలి. త్వరగా దుస్తులు వచ్చే విధంగా చర్యలు తీసు కుంటే బాగుంటుంది.

చిరిగిన వాటితోనే పాఠశాలకు..

..కల్యాణి, తొమ్మిదో తరగతి



చాలా మంది విద్యార్థులు రెండేళ్ల క్రితం సరఫరా చేసిన దుస్తులనే వేసు కొని పోతున్నారు. కొందరు విద్యార్థుల దుస్తులు చిరిగిపోయాయి. వీటితోనే పాఠశాలకు వెళ్తున్నారు. వీటితోపాటు కాస్మోటిక్ ఛార్జీలు, బ్యాగులు కూడా రాలేదు.

సరఫరా కాలేదు

..శంకరయ్య, సహాయ వెల్ఫేర్ అధికారి, కామారెడ్డి జిల్లా

గత ఏడాది దుస్తులు సరఫరా చేయలేని విషయం వాస్తవమే. జిల్లాల పునర్విభజనతో కొంత ఇబ్బందిగా మారింది. కొలతలు తీసుకపోయిన దుస్తులు రాలేదు. దీంతో సరఫరా చేయలేక పోయాం. ఈ ఏడాది తప్పకుండా సరఫరా చేస్తాం. కాస్మోటిక్ ఛార్జీలు తదితర వాటికి ప్రభుత్వం ఇప్పటికే నిధులు మంజూరు చేసింది. త్వరలో విద్యార్థులకు చేరేలా చర్యలు తీసుకుంటాం.



తహసీల్దారు కార్యాలయం ఎదుట ఉపాధ్యాయ సంఘాల నాయకుల నిరసన

సీపీఎస్‌ను రద్దు చేయాలని నిరసన

నిజామాబాద్ విద్యావిభాగం, న్యూస్‌టుడే: ఉద్యోగ, ఉపాధ్యాయులకు శాపంగా మారిన సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ నాయకులు డిమాండు చేశారు. గురువారం జిల్లాకేంద్రంలోని తహసీల్దారు కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సీపీఎస్ విధానంతో పదవీ విరమణ తర్వాత భద్రత లేకుండా పోయిందన్నారు. కొంతకాలంగా రద్దు చేయాలని ఉద్యమిస్తున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం సిగ్గుచేటన్నారు. రద్దు చేసేవరకు ఉద్యమిస్తూనే ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ నాయకులు శంకర్, వి.సురేశ్, సత్యానంద్ తదితరులు పాల్గొన్నారు.

ఏబీవీపీ ఆధ్వర్యంలో కళాశాలల బంద్

కామారెడ్డి పట్టణం, న్యూస్‌టుడే: బకాయి పడిన ఫీజురీయంబర్స్‌మెం ట్‌ను వెంటనే విడుదల చేయాలని డిమాండు చేస్తూ గురువారం ఏబీవీపీ ఆధ్వర్యంలో జిల్లాకేంద్రంలో కళాశాలల బంద్ నిర్వహించారు. ఈ సంద ర్భంగా సంస్థ జిల్లా కన్వీనర్ బాలరాజు మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా బకాయి ఫీజురీయంబర్స్‌మెంట్ చెల్లించకపోవడంతో విద్యార్థులకు తీవ్ర ఇబ్బందులు తప్పడం లేదన్నారు. యాజమాన్యాలు ఫీజులు చెల్లించాలని విద్యార్థులపై ఒత్తిడి తెస్తున్నారన్నారు. ఈ విషయంలో ప్రభుత్వం వెంటనే స్పందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నగర సంఘటన కార్యదర్శి మంత్రి సుధీర్, నాయకులు భరత్, నందు, సాయి, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎదుట నిరసన తెలుపుతున్న ఏబీవీపీ నాయకులు

ప్రాణహిత- చేవెళ్ల పైలాన్‌కు క్షీరాభిషేకం

కామారెడ్డి, న్యూస్‌టుడే: జిల్లా కేంద్రంలోని నిజాంసాగర్ చౌరస్తాలో ఉన్న ప్రాణహిత - చేవెళ్ల పథకం పైలాన్‌కు గురువారం కాంగ్రెస్ ఆధ్వర్యంలో క్షీరాభిషేకం నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో నాటి ముఖ్యమంత్రి వైఎస్ఆర్ కామారెడ్డి జిల్లా కేంద్రంలో శంకుస్థాపన చేసి పైలాన్‌ను ఆవిష్కరిం చారు. కామారెడ్డి ప్రాంతానికి సాగునీరును తీసుకొచ్చేందుకు షబ్బీర్‌అలీ ఈ పథకం సాధిస్తే ప్రస్తుత ప్రభుత్వం పనులు చేయకుండా డిజైన్ మార్చడానికి ప్రయత్నించిందని కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. కొత్త మార్గంలో నీరొచ్చే పర స్థితి లేదని గ్రహించి పాత పద్ధతిలోనే పనులు కొనసాగిస్తామని ప్రభుత్వం ప్రక టించిన నేపథ్యంలో ఈ కార్యక్రమం చేపట్టినట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ పట్టణాధ్యక్షుడు శ్రీనివాస్‌రావు, యువజన విభాగం డివిజన్ అధ్యక్షుడు కన్నయ్య, మండల యువజన శాఖ అధ్యక్షుడు నరేశ్, ఆయా విభాగాల నాయ కులు, కౌన్సిలర్లు అశోక్‌రెడ్డి, మోహన్, శేఖర్, రాజు, తదితరులు పాల్గొన్నారు.


ప్రాణహిత- చేవెళ్ల పైలాన్‌కు పాలాభిషేకం చేస్తున్న కాంగ్రెస్ శ్రేణులు

వైభవంగా రుద్రహోమం

కామారెడ్డి గ్రామీణం, న్యూస్‌టుడే: కామారెడ్డి మండలం దేవునిపల్లి మల్లికార్జున స్వామి ఆలయంలో శ్రావణమాసోత్సవాలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో శివలింగానికి ప్రత్యేక పూజ చేపట్టారు. అన్న పూజ నిర్వహించారు. వేదపండితులు గణపతి సహిత రుద్రహోమం చేపట్టారు. దంపతులు, గ్రామస్థులు హోమంలో పాల్గొని పూజలు చేశారు. వీడీసీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో సర్పంచి నిట్టు వెంకట్‌రావు, వీడీసీ అధ్యక్షుడు కాసర్ల రవీందర్, వార్డు సభ్యులు మురళి, మర్కంటి స్వామి, ప్రతినిధులు నిట్టు నారాయణరావు, శివాజీరావు, విఠల్, మల్లేష్, బీరయ్య పాల్గొన్నారు.


మల్లికార్జున ఆలయంలో రుద్రహోమం చేస్తున్న పండితులు

జనరల్ స్టడీస్
భారతదేశ చరిత్ర



★ స్వామి వివేకానందుడు 'అన్ని జాతుల్లో ఉన్న పేదలే నేను విశ్వసించే ఏకైక దైవం' అని పేర్కొన్నారు.

★ 1893 లో అమెరికాలోని చికాగో నగరంలో జరిగిన కార్యక్రమంలో స్వామి వివేకానంద హిందూ మత గొప్పతనం గురించి ప్రసంగించారు.

ప్రతిభ

'సతి' విధానాన్ని రద్దు చేసింది ఎవరు..?

సాంఘిక, మత సంస్కరణలు ఉద్యమాలు

1. 1828 లో బ్రహ్మసమాజాన్ని స్థాపించింది ఎవరు?
1) దయానంద సరస్వతి
2) కేశవ చంద్రసేన్
3) దేవేంద్రనాథ్ ఠాగూర్
4) రాజా రామమోహన్‌రాయ్

2. బ్రహ్మ సమాజానికి కార్యదర్శిగా పని చేసిన వ్యక్తి ఎవరు?
1) కేశవ చంద్రసేన్ 2) రామచంద్ర విద్యావాగీష్
3) దేవేంద్రనాథ్ ఠాగూర్ 4) తారాచంద్

3. రాజా రామమోహన్‌రాయ్ కృషి ఫలితంగా 1829 లో సతి విధానాన్ని రద్దు చేసింది ఎవరు?
1) విలియం జోన్స్ 2) విలియం స్లీమెన్
3) విలియం బెంటింక్ 4) లార్డ్ డల్హౌసీ

4. రాయ్ జీవిత కథను రాసింది ఎవరు?
1) సోఫియా డాబ్సన్ కోలెట్ 2) విలియం డిగ్బీ
3) హెన్రీ డెరీజియో 4) తారాచంద్

5. బ్రహ్మధర్మం అనే గ్రంథాన్ని రచించింది ఎవరు?
1) దేవేంద్రనాథ్ ఠాగూర్ 2) ద్వారకానాథ్ ఠాగూర్
3) రవీంద్రనాథ్ ఠాగూర్ 4) ఎవరూ కాదు

6. 1872 లో స్వదేశస్తుల వివాహ చట్టం రావడానికి కృషి చేసిన భారతీయుడు ఎవరు?
1) రాజా రామమోహన్‌రాయ్
2) కేశవ చంద్రసేన్
3) ఈశ్వరచంద్ర విద్యాసాగర్
4) రామచంద్ర విద్యావాగీష్

7. భారతదేశంలో తొలి కార్మిక పత్రిక 'శ్రమజీవి'ని ఎవరు స్థాపించారు?
1) బాబూ శశిపాద బెనర్జీ 2) కేశవ చంద్రసేన్
3) ఆత్మారాం పాండురంగ
4) ఈశ్వరచంద్ర విద్యాసాగర్

8. ఈశ్వరచంద్ర విద్యాసాగర్ కృషి ఫలితంగా చేసిన చట్టం?
1) సతి రద్దు చట్టం
2) బాల్య వివాహాల నిషేధ చట్టం
3) నరబలి రద్దు చట్టం
4) వితంతు పునర్వివాహ చట్టం

9. భారతదేశంలో తొలి వితంతు పునర్వివాహం 1856 లో ఏ నగరంలో జరిగింది?
1) రాజమండ్రి 2) కాకినాడ 3) కలకత్తా 4) బొంబాయి

10. దక్కన్ ఎడ్యుకేషనల్ సొసైటీని స్థాపించింది ఎవరు?
1) ఆత్మారాం పాండురంగ 2) ఎం.జి. రనడే
3) ఆర్.జి. భండార్కర్ 4) పండిత రమాబాయి

11. 1873 లో సాధారణ ధర్మసభను స్థాపించింది ఎవరు?
1) ఆనందమోహన్ బోస్ 2) కేశవ చంద్రసేన్
3) బాబూ శశిపాద బెనర్జీ 4) శివనాథశాస్త్రి

12. సులభ్ సమాచార్ పత్రికను నడిపింది ఎవరు?
1) బాబూ శశిపాద బెనర్జీ 2) కేశవ చంద్రసేన్
3) దేవేంద్రనాథ్ ఠాగూర్ 4) ఎవరూ కాదు

13. వితంతు వివేకం, బెంగాల్ చరిత్ర లాంటి గ్రంథాలను రచించింది ఎవరు?
1) ఈశ్వరచంద్ర విద్యాసాగర్
2) రాజా రామమోహన్‌రాయ్
3) కేశవ చంద్రసేన్ 4) శశిపాద బెనర్జీ

14. దేవదాసీ వ్యవస్థ నిర్మూలనకు కృషి చేసింది ఎవరు?
1) కేశవ చంద్రసేన్
2) రఘుపతి వెంకటరత్నం నాయుడు
3) కందుకూరి వీరేశలింగం 4) సత్యమూర్తి

15. బొంబాయిలో 'శారదాసదన్'ను స్థాపించింది ఎవరు?
1) సావిత్రిబాయి పూలే
2) పండిత రమాబాయి సరస్వతి
3) తారాబాయి షిండే 4) ఉన్నవ లక్ష్మీబాయమ్మ

16. 'లోకహితవాది'గా పేరొందిన వ్యక్తి ఎవరు?
1) రఘుపతి వెంకటరత్నం 2) రఘుపతి వెంకయ్య
3) కందుకూరి వీరేశలింగం
4) గోపాల్ హరిదేశ్‌ముఖ్

మీ అభిప్రాయాలు పంపాల్సిన ఈమెయిల్ ఐడీ
pratibhadesk@eenadu.net



- రచయిత
బి. నాగరాజు
అసిస్టెంట్ ప్రొఫెసర్

17. కిందివారిలో విభిన్నమైన వారిని గుర్తించండి.
1) డి.కె. కార్వే 2) ఆత్మారాం పాండురంగ
3) ఎం.జి. రనడే 4) ఆర్.జి. భండార్కర్

18. 'వేదాలకు మరలండి' అనే నినాదాన్ని ఇచ్చినవారు?
1) స్వామి వివేకానంద 2) స్వామి విరజానంద
3) స్వామి దయానంద 4) రాజా రామమోహన్‌రాయ్

19. దయానంద సరస్వతికి సంబంధించి సరికానిది ఏది?
1) సత్యార్థ ప్రకాశిక గ్రంథాన్ని రచించారు
2) సాంఘిక శుద్ధి ఉద్యమాన్ని నడిపారు
3) బోధనలు హిందీలో, రచనలు సంస్కృతంలో సాగాయి
4) అన్నీ సరైనవే

20. ఆర్య సమాజ గురుకులశాఖ ప్రధాన కేంద్రం ఏది?
1) కేధారినాథ్ 2) హరిద్వార్
3) లాహోర్ 4) గంగోత్రి

21. దయానందుడి అనంతరం ఆర్య సమాజాన్ని నడిపింది, నాయకత్వం వహించింది ఎవరు?
1) లాలా లజపతిరాయ్ 2) లాలా హంసరాజ్
3) స్వామి విరజానంద 4) స్వామి శ్రద్ధానంద

22. 'పురోహితులు మహా అపవిత్రులు, పండితులు పురోహితుల కన్నా భ్రష్టులు, అజ్ఞానులు' అన్నదెవరు?
1) స్వామి శ్రద్ధానంద 2) లాలా లజపతిరాయ్
3) గోపాల్ హరిదేశ్‌ముఖ్ 4) ఎం.జి. రనడే

23. దయానంద్ ఆంగ్లో వైదిక కళాశాలను ఎక్కడ స్థాపించారు?
1) హరిద్వార్ 2) లాహోర్
3) పెషావర్ 4) అడయార్

24. 'నదులన్నీ సముద్రంలో కలిసినట్లే, మతాలన్నీ భగవంతుడిలో విలీనమవుతాయి' అన్నదెవరు?
1) స్వామి దయానంద 2) స్వామి వివేకానంద
3) రామకృష్ణ పరమహంస 4) అనిబిసెంట్

25. 'ప్రబుద్ధ భారత్' అనే అంగ్ల పత్రికను నిర్వహించింది ఎవరు?
1) స్వామి వివేకానంద 2) రామకృష్ణ పరమహంస
3) శిశిర్‌కుమార్ ఘోష్ 4) కేశవ చంద్రసేన్

26. 1878 లో సాధారణ బ్రహ్మ సమాజాన్ని స్థాపించింది ఎవరు?
1) శివనాథశాస్త్రి 2) ఆనంద్‌మోహన్ బోస్
3) 1, 2 4) ఎవరూ కాదు

27. 1875 లో అమెరికాలోని ఏ నగరంలో దివ్యజ్ఞాన సమాజాన్ని స్థాపించారు?
1) శాన్‌ఫ్రాన్సిస్కో 2) వాషింగ్టన్
3) న్యూయార్క్ 4) మిసిసిపి

28. అలీఘర్ ఉద్యమాన్ని నిర్వహించింది ఎవరు?
1) సర్ సయ్యద్ అహ్మద్‌ఖాన్
2) నవాబ్ అబ్దుల్ లతీఫ్
3) ధర్మ్‌నిజామి 4) షరియతుల్లా

29. 'సుందర భారత వధువుకు హిందువులు, ముస్లింలు రెండు కన్నుల లాంటి వారు' అన్నదెవరు?
1) జిన్నా 2) సయ్యద్ అహ్మద్‌ఖాన్
3) మహ్మద్ ఇక్బాల్ 4) మౌలానా అబ్దుల్ కలాం

30. నామ్‌ధారీ ఉద్యమానికి నాయకుడు ఎవరు?
1) భాయి దయాల్‌సింగ్ 2) భాయి దర్బార్‌సింగ్
3) భాయి రాంసింగ్ 4) భాయి సుందర్‌సింగ్

31. ఆత్మగౌరవ ఉద్యమాన్ని ప్రారంభించిందెవరు?
1) పి. త్యాగరాయ చెట్టి 2) జ్యోతిరావు పూలే
3) రామస్వామి నాయకర్ 4) అంబేడ్కర్

32. 'ఒకే మతం, ఒకే కులం, ఒకే దైవం' అనే విధానాన్ని ప్రచారం చేసింది ఎవరు?
1) రాజా రామమోహన్‌రాయ్
2) స్వామి దయానంద సరస్వతి
3) స్వామి వివేకానంద 4) ఎవరూ కాదు

33. 1924 లో వైకోం సత్యాగ్రహాన్ని నిర్వహించింది?
1) అంబేడ్కర్ 2) జ్యోతిరావు పూలే
3) నారాయణగురు
4) పెరియార్ రామస్వామి నాయకర్

34. 'గులాంగిరి' గ్రంథాన్ని రచించింది ఎవరు?
1) జ్యోతిరావు పూలే 2) బి.ఆర్. అంబేడ్కర్
3) భాగ్యరెడ్డి వర్మ 4) ఓంప్రకాశ్ వాల్మీకి

35. 1848 లో తొలి బాలికా పాఠశాలను ఎక్కడ ప్రారంభించారు?
1) రాజమండ్రి 2) ధవళేశ్వరం
3) బొంబాయి 4) పుణె

36. 'తహరీఖ్ ఉల్ అఖ్లాక్' అనే పత్రికను ఎవరు నిర్వహించారు?
1) నవాబ్ అబ్దుల్ లతీఫ్ 2) థియోడర్ బెక్
3) దాదాభాయ్ నౌరోజీ 4) సయ్యద్ అహ్మద్‌ఖాన్

37. 'నేను సోషలిస్ట్'ని అని ప్రకటించుకున్న తొలి భారతీయుడు ఎవరు?
1) ఎం.ఎన్. రాయ్ 2) జయప్రకాశ్ నారాయణ్
3) స్వామి వివేకానంద 4) సుభాష్ చంద్రబోస్

38. రహస్య సిద్ధాంతం అనే గ్రంథాన్ని రచించింది?
1) అనిబిసెంట్ 2) జిడ్డు కృష్ణమూర్తి
3) జి.ఎస్. అరుండేల్ 4) మేడం బ్లావెట్‌స్కీ

39. వేద సమాజాన్ని దక్షిణ భారత బ్రహ్మ సమాజంగా రూపొందించింది ఎవరు?
1) మన్నవ బుచ్చయ్య పంతులు
2) కందుకూరి వీరేశలింగం
3) శ్రీధరనాయుడు 4) దేశిరాజు పెదబాపయ్య

40. అకాళీదళ్‌ను ఎప్పుడు స్థాపించారు?
1) 1910 2) 1920 3) 1924 4) 1930

41. సమాధులు, స్మశానాలను ధ్వంసం చేస్తూ, కసాయి వారిని హత్య చేసిన సిక్కు ఉద్యమం ఏది?
1) నామ్‌ధారీ 2) నిరంకారీ 3) కూకా 4) అకాళీదళ్

42. 1888 లో బొంబాయిలో మహాత్మ బిరుదుతో సత్కారం అందుకున్న వ్యక్తి ఎవరు?
1) గాంధీజీ 2) జ్యోతిరావు పూలే
3) గోపాల్ హరిదేశ్‌ముఖ్ 4) ఎవరూ కాదు

43. 'కుడి అరశు' అనే వారపత్రికను నడిపింది ఎవరు?
1) జ్యోతిరావు పూలే 2) రామస్వామి నాయకర్
3) నారాయణ గురు 4) అంబేడ్కర్

44. 1901 లో కొరేగావ్ రైల్వేస్టేషన్‌లో కులవివక్ష ఎదుర్కొన్న వ్యక్తి ఎవరు?
1) అంబేడ్కర్ 2) ఓంప్రకాశ్ వాల్మీకి
3) జ్యోతిరావు పూలే 4) భాగ్యరెడ్డి వర్మ

45. 'జుతాన్' అనే పేరుతో ఆత్మకథను రాసుకున్నది ఎవరు?
1) అంబేడ్కర్ 2) ఓంప్రకాశ్ వాల్మీకి
3) జ్యోతిరావు పూలే 4) రామస్వామి నాయకర్

46. 1944 లో ద్రవిడ కజగం (DK) పార్టీని స్థాపించింది?
1) రామస్వామి నాయకర్ 2) అన్నాదురై
3) కరుణానిధి 4) పి. త్యాగరాయ చెట్టి

47. కులప్రసక్తి లేని దేవాలయాలను నిర్మించింది ఎవరు?
1) రామస్వామి నాయకర్ 2) రామానుజాచార్యులు
3) రామానందుడు 4) నారాయణ గురు

48. 'శ్రామిక కులాలైన శూద్రులు, అంటరాని కులాలైన అతి శూద్రులు కలిసి పోరాడితేనే కుల వివక్ష పోతుంది' అన్నదెవరు?
1) జ్యోతిరావు పూలే 2) అంబేడ్కర్
3) ఓంప్రకాశ్ వాల్మీకి 4) బాతుల వెంకట్రావ్

49. 1873 లో సత్యశోధక సమాజాన్ని స్థాపించింది ఎవరు?
1) జ్యోతిరావు పూలే 2) అంబేడ్కర్
3) ఓంప్రకాశ్ వాల్మీకి 4) నారాయణ గురు

50. 1903 లో 'నారాయణ ధర్మ పరిపాలనా యోగం' సంస్థను స్థాపించింది ఎవరు?
1) జ్యోతిరావు పూలే 2) నారాయణ గురు
3) రామస్వామి నాయకర్
4) స్వామి దయానంద సరస్వతి

51. ఎగువ కులంలో సంస్కరణోద్యమాన్ని ప్రారంభించింది ఎవరు?
1) జ్యోతిరావు పూలే 2) నారాయణ గురు
3) రామస్వామి నాయకర్ 4) అంబేడ్కర్

52. ఇండిపెండెంట్ లేబర్ పార్టీని స్థాపించింది ఎవరు?
1) అంబేడ్కర్ 2) సుభాష్ చంద్రబోస్
3) జవహర్‌లాల్ నెహ్రూ 4) లార్డ్ అట్లీ

53. రాజా రామమోహన్‌రాయ్ మరణానంతరం ఎవరి ఆర్థిక సహకారంతో బ్రహ్మ సమాజాన్ని నిర్వహించారు?
1) దేవేంద్రనాథ్ ఠాగూర్ 2) సత్యేంద్రనాథ్ ఠాగూర్
3) రామచంద్ర విద్యావాగీష్ 4) ద్వారకనాథ్ ఠాగూర్

54. 1929 నాటి శారదా చట్టం ప్రకారం బాలికలు, బాలుర వివాహ వయసెంత?
1) 12, 14 2) 14, 16 3) 18, 21 4) 10, 12

55. పాట్నా, కలకత్తాల్లో ముస్లిం పాఠశాలలు (మదర్సాలు) స్థాపించింది ఎవరు?
1) సావిత్రిబాయి పూలే 2) రమాబాయి సరస్వతి
3) తారాబాయి షిండే 4) రోకియా సఖావత్

56. యంగ్ బెంగాల్ ఉద్యమాన్ని నిర్వహించింది ఎవరు?
1) హెన్రీ డెరీజియో 2) రాజా రామమోహన్‌రాయ్
3) డేవిడ్ హేర్ 4) అలెగ్జాండర్ డఫ్

57. కింది అంశాలను జతపరచండి.
i) సంవాద కౌముది a) కేశవ చంద్రసేన్
ii) సులభ్ సమాచార్ b) రాజా రామమోహన్‌రాయ్
iii) తత్వబోధిని c) రఘుపతి వెంకటరత్నం
iv) బ్రహ్మ ప్రకాశిక d) దేవేంద్రనాథ్ ఠాగూర్
1) i-a, ii-b, iii-c, iv-d 2) i-b, ii-a, iii-d, iv-c
3) i-d, ii-c, iii-b, iv-a 4) i-c, ii-d, iii-a, iv-b

58. సంగత్‌సభ (సంగీత సభ)ను ప్రారంభించింది ఎవరు?
1) రాజా రామమోహన్‌రాయ్
2) దేవేంద్రనాథ ఠాగూర్ 3) కేశవ చంద్రసేన్
4) ఈశ్వరచంద్ర విద్యాసాగర్

జవాబులు

1-4	13-1	25-1	37-3	49-1
2-4	14-2	26-3	38-4	50-2
3-3	15-2	27-3	39-3	51-2
4-1	16-4	28-1	40-2	52-1
5-1	17-1	29-2	41-3	53-4
6-2	18-3	30-3	42-2	54-2
7-1	19-2	31-3	43-2	55-4
8-4	20-2	32-4	44-1	56-1
9-3	21-4	33-4	45-2	57-2
10-2	22-3	34-1	46-2	58-3.
11-3	23-2	35-4	47-4	
12-2	24-3	36-4	48-1	

1. Recently State-owned oil firms IOC, BPCL and HPCL signed an agreement to jointly set up the world's largest refinery and petro-chemical complex in:
a) Maharashtra b) Gujarat
c) Rajasthan d) Karnataka

2. Recently in an attempt to reduce the number of deaths of endangered wildlife in Thar Desert, new "rescue wards" have come up in the far-flung rural areas of Jodhpur. Thar Desert does not lie in:
a) Gujarat b) Haryana
c) Madhya Pradesh d) Punjab

3. Recently Reserve Bank of India has put which bank under prompt corrective action (PCA) due to a sharp increase in bad loans?
a) Union Bank of India
b) Central Bank of India
c) United Bank of India d) IDBI Bank

4. Recently India has decided for the first time to place a dedicated cell to promote investments of which country in India?
a) Canada b) USA
c) Australia d) Russia

5. The National Physical Laboratory (NPL), part of the Council of Scientific & Industrial Research and the only agency in India that is authorised to maintain Indian Standard Time (IST). It is located in:
a) Mumbai b) Allahabad
c) New Delhi d) Kolkata

6. Recently a team of experts at the Indian Institute of Technology - Kharagpur has fashioned a hybrid material based on silk protein called:
a) Silk Lyptonn b) Silk Fibroin
c) Silk Ranyon d) Silk Tinyton

7. Recently the Ministry of Health and Family Welfare has launched 'IDCF' in order to intensify efforts to reduce child deaths due to:
a) Diphtheria b) Tuberculosis
c) Diarrhoea d) Tetanus



8. Who has been appointed as India's ambassador to the European Union (EU) in June 2017?
a) Gaitri Issar Kumar
b) Ajit Vinayak Gupte
c) Reenat Sandhu
d) Ranjan Deepak

9. The government is set to roll out the 'Mission Parivar Vikas' programme to improve family planning services in how many districts of India?
a) 56 b) 78 c) 104 d) 146

10. Name the 1st Indian woman who has been elected as member of International Tribunal for the Law of the Sea (ITLOS)?
a) Sumedha Puri b) Anandita Razdan
c) Koel Agrahari d) Neeru Chadha

11. Recently Anglo American's diamond unit De Beers launched the world's largest diamond exploration vessel off the coast of:
a) South Africa b) Chile
c) Namibia d) Egypt

12. Recently the Asian Infrastructure Investment Bank (AIIB) approved it's first-ever equity investment, worth .... to catalyze private capital for infrastructure projects in India.
a) $ 70 million b) $110 million
c) $150 million d) $230 million



13. Who was the first Indian woman driver competed in one of the highest classes of Formula racing in the country at the upcoming JK Tyre-FMSCI National racing championship?
a) Radha Menon b) Aprajita Sehgal
c) Mira Erda d) Ritu Das

★ Which among the following space organizations revealed 10 new rocky, Earth-sized planets that could potentially have liquid water and support life in June 2017? *Ans: c*
a) Indian Space Research Organisation (ISRO)
b) Japan Aerospace Exploration Agency (JAXA)
c) National Aeronautics and Space Administration (NASA)
d) Russian Federal Space Agency (RFSA)

ప్రతిభ

Tiger State of India is...

14. According to the study by UK-based Money Super Market what is the present rank of India in survey of nations with the lowest global environmental impact?
a) 34th b) 46th c) 57th d) 75th

15. Who is not among the three countries that will participate in Malabar 2017, a joint mid-summer exercise aimed at addressing shared threats to maritime security in the Indo-Asia Pacific region?
a) Japan b) USA
c) Indonesia d) India



16. David Grossman has won the Man Booker International Prize for his novel "A Horse walks into a bar". David Grossman belongs to:
a) Uganda
b) Canada
c) Australia d) Israel

17. Recently the government, through a notification amending a prevention of money laundering law, has made it mandatory to provide Aadhaar to open a bank account and to conduct a transaction of .... or more.
a) Rs.20,000 b) Rs.50,000
c) Rs.1,00,000 d) Rs.2,50,000

18. According to Environment Minister Dr. Harsh Vardhan, India is committed to achieve Land Degradation Neutrality by the year:
a) 2020 b) 2025 c) 2030 d) 2050

19. Recently which of the following country ratified automatic exchange of financial account information with India and 40 other jurisdictions to facilitate immediate sharing of details on suspected black money?
a) Belarus b) Switzerland
c) Russia d) USA

20. In order to boost G&J sector in the region Gem & Jewellery Training Institute, a first of its kind in Southern India is to be set up in:
a) Kochi b) Palakkad
c) Udupi d) Mangalore

21. In an attempt to keep India's regional navigation satellite system fully operational, ISRO is preparing to launch a back-up for IRNSS-1A, one of the seven satellites in the constellation. What is the name of its regional navigation satellite system?
a) GAGAN b) NavIC
c) Galileo d) None of the above

22. Recently which of the following countries's scientists have found that using blue-green algae and light to trigger photosynthesis could help treat cardiac disease, the top cause of death globally?
a) Japan b) Germany
c) USA d) China

23. Recently P.N.Bhagwati passed away. He was the:
a) Former Chief Election Commissioner of India
b) Former Chief Justice of India
c) Former Indian cricket test team captain
d) First Chief Information Commissioner of India

Current Affairs

24. Gorkha Janmukti Morcha has been in the news, because it has been campaigns for the creation of a separate state Gorkhaland within India, out of districts in the north of which of the following states of India?
a) Tamil Nadu b) West Bengal
c) Uttar Pradesh d) Madhya Pradesh

25. Dr. Mahesh Sharma, Minister of State (Independent charge) for Culture & Tourism launched the implementation of the "National Mission on Cultural Mapping of India' at:
a) Mathura, Uttar Pradesh
b) Chitradurga, Karnataka
c) Tiruchirapalli, Tamil Nadu
d) Kurnool, Andhra Pradesh

26. How many new Post Office Passport Seva Kendras (POPSKs) has been launched by Government of India in June 2017?
a) 50 b) 149 c) 100 d) 500

27. Which is the country's first public transport system to reserve jobs for members of the third gender people in June 2017?
a) Kolkata Metro b) Hyderabad Metro
c) Kochi Metro d) Delhi Metro

28. Sardar Sarovar Dam is being built on which of the following rivers?
a) Tapi b) Krishna
c) Narmada d) Godavari

29. Which of the following states of India is poised to fortify its position as the "Tiger State of India" with major reserves indicating an increase in the tiger population as per the annual census completed recently?
a) Karnataka b) Assam
c) Gujarat d) Rajasthan

30. The Indian Space Research Organisation (ISRO) has progressed to the testing of subsystems in the development of a semi-cryogenic engine for rockets with heavier payload capacity. The semi-cryogenic engine uses a combination of which of the following as propellants?
a) Liquid oxygen (LOX)
b) Refined kerosene (Isrosene)
c) Solid lithium (SLM)
d) Both (a) and (b)

31. Who among the following won the doubles title in the $60,000 ITF women's tennis tournament in June 2017?
a) Prarthana Thombare and Kotomi Takahata
b) Prarthana Thombare and Natcharee Teerachodjiranon
c) Prarthana Thombare and Yu-Yun Li
d) Prarthana Thombare and Natasha Sengphrachanh

For Bank exams Study materials, Online tests please visit...
www.eenadupratibha.net

32. Right to Information Act reveals that the Election Commission of India had ordered registration of FIR against the Chief Minister and others for alleged electoral malpractices during the Dr. Radhakrishnan Nagar by-election of which of the following states?
a) Tamil Nadu b) West Bengal
c) Goa d) Karnataka

33. A Street in Thuruthi ward of Kasaragod municipality that was recently named 'Gaza', a reference to the disputed strip of land between which of the following countries?
a) Israel and Egypt b) Israel and Syria
c) Israel and Libya d) Israel and Jordon

34. Which among the following Palaces has becomes first Indian building to get trademark in June 2017?
a) Mysore Palace b) Taj Mahal Palace
c) Nizam Palace
d) Raja Maharanjith Singh Palace

35. The 106th Session of International Labour Conference (ILC) was held from 5-16th June 2017 in:
a) USA b) South Africa
c) Switzerland d) Norway

36. How many member countries are there in the Asian Infrastructure Investment Bank?
a) 80 b) 10 c) 50 d) 40

37. Reserve Bank of India said its internal advisory committee (IAC) had identified 12 accounts, which account for .... % of non-performing assets of the Indian banking system for immediate resolution under the Insolvency and Bankruptcy Code (IBC).
a) 30 b) 25 c) 20 d) 15

38. The 'Make in India' initiative unveiled by Prime Minister Narendra Modi in 2014, provided the supply side intervention(s) of which of the following?
a) FDI reforms
b) Ease of doing business
c) Scaling up physical infrastructure and competitive federalism
d) All of the above

39. Which among the following country's cricket team has won its maiden ICC Champion Trophy in June 2017?
a) India b) England
c) Pakistan d) South Africa

40. Who among the following won the Indonesia Open men's singles trophy in June 2017?
a) Sai Praneeth b) Son Wan Ho
c) Kidambi Srikanth d) Kazumasa Sakai

Key

1-a	10-d	19-b	28-c	37-b
2-c	11-c	20-c	29-a	38-d
3-b	12-c	21-b	30-d	39-c
4-d	13-c	22-c	31-a	40-c
5-c	14-d	23-b	32-a	
6-b	15-c	24-b	33-a	
7-c	16-d	25-a	34-b	
8-a	17-b	26-b	35-c	
9-d	18-c	27-c	36-a	

హాయ్! బుజ్జీ!!

పదసంపద!

రోజుకు రెండు పదాలు చదివితే పదసంపద మీదే!

- Puff = ఊదుట, ఉబ్బు
- కలహం = పోట్లాట

నవ్వుల జల్లులు!



శీను: అమ్మా! పక్కింటాంటీ ఏంటీ, కుర్చీ పట్టుకుని నీ వెనకే తిరుగుతోంది?
తల్లి: నేను కట్టుకున్నది ఆవిడ పట్టుచీరలే!

- తోట తిరుపతిరావు, *విశాఖపట్నం*



తల్లి: గోడను అలా భూతద్దం పెట్టి చూస్తున్నావేంటి?
బిట్టు: నువ్వే కదమ్మా గోడలకు చెవులుంటాయన్నావు. అందుకే వెతుకుతున్నా!

- మంగళపెల్లి కొమురయ్య, *తొర్రూరు*

చిలిపి ప్రశ్న

పరుగులు ఎక్కడ తీస్తారు?

- ఎం. నాగభూషణం, *మహబూబ్‌నగర్*

లంచ్‌బాక్స్‌లు చూడండి... తినడం కుదరదండి!

స్కూలుకు పుస్తకాలతో పాటు తప్పకుండా తీసుకుపోయేదేంటి? ఒక్క నిమిషం ఆలోచించైనా టిఫిన్ బాక్స్ అని చెప్పేస్తాం. ఎందుకంటే అది కూడా మనం బడికి తీసుకుపోయే వాటిల్లో ముఖ్యమైంది. అందుకే ఇష్టమైన కార్టూన్‌పాత్రల బొమ్మలతో, రంగు రంగుల్లో మనకు నచ్చిన ఆకారాల్లో ఉన్న డబ్బాలను కొనుక్కుంటాం. సరేగానీ ఇదంతా ఇప్పుడెందుకు అనే సందేహం వచ్చిందా?

- రకరకాల భోజన డబ్బాలతో ఉందో ప్రదర్శనశాల. పేరు 'లంచ్‌బాక్స్ మ్యూజియం'. అతి పెద్దది కూడా. చూడాలంటే అమెరికా జార్జియాలోని కొలంబస్‌కు వెళ్లాల్సిందే.
- ఇందులో అడుగుపెట్టగానే ఒకటి కాదు రెండు కాదు వరుసల్లో పేర్చిన బోలెడు డబ్బాలు కనిపిస్తాయి. వీటి సంఖ్య దాదాపు 3,500. ప్లాస్టిక్, మెటల్ వంటి రకరకాల పదార్థాలతో చేసినవి ఇవన్నీ.
- అలెన్ ఉడాల్ అనే తాతయ్య సేకరించి పెట్టారీ డబ్బాలన్నింటినీ. 1990 నుంచి ఈ పని మొదలుపెట్టాడట. అలా ఆనాటి డబ్బాల నుంచి అంటే మన నాన్నలు బడికి తీసుకెళ్లిన వాటి నుంచి ఇప్పటి కొత్తరకం లంచ్‌బాక్స్‌ల వరకూ చూడొచ్చు.



మీకు తెలుసా?

- పనిచేసే దగ్గరకు డబ్బాలో భోజనం తీసుకెళ్లే పద్ధతి 200 సంవత్సరాల క్రితమే మొదలైంది.
- 1950 నుంచి 1970ల్లో టిఫిన్ - లంచ్ బాక్స్‌ల అలవాటు ఎక్కువగా పెరిగిందట. రకరకాల అలంకరణలతో మార్కెట్లోకి వచ్చాయట.

నీకో లక్ష్యం ఉండటమే కాదు, దాన్ని ఎంత త్వరగా వీలైతే అంత త్వరగా సాధించుకునేలా వ్యూహ నైపుణ్యం కూడా ఉండాలి

- అబ్దుల్ కలాం

ఎటు చదివినా ఒకటే!

BUSH SAW SUNUNU SWASH SUB.

ఐదు తేడాలు కనుక్కోండి





పట్టికలో పదాలు

ఇక్కడి పదాలు పట్టికలో ఉన్నాయి. కనుక్కోండి

Z	B	W	K	X	B	R	V	P	L	A	E	V	O	Z
J	P	R	A	J	V	U	O	E	Y	D	R	T	Q	T
P	C	A	L	E	C	N	A	D	U	O	U	B	G	Q
R	I	W	R	A	U	I	F	F	V	X	T	O	K	T
O	S	S	F	T	W	V	G	C	E	D	U	I	R	H
G	U	Q	D	Y	Y	E	A	D	K	A	F	K	E	P
R	M	A	C	N	G	R	O	C	O	L	L	E	G	E
A	L	Z	A	O	E	S	D	A	N	G	S	C	W	A
M	O	Y	R	W	S	I	O	Z	W	T	U	T	S	K
M	O	Q	D	K	N	T	R	B	O	N	C	X	Y	D
X	H	P	S	N	E	Y	H	F	G	R	C	E	S	F
W	C	H	E	N	O	I	T	A	R	B	E	L	E	C
N	S	R	K	V	A	S	G	I	F	T	S	C	U	A
A	B	I	B	G	D	X	C	W	W	R	S	P	K	P
W	A	W	A	R	D	S	S	P	E	C	I	A	L	E

SUCCESS, FUTURE, PROUD, PARTY, GIFT, DINNER, DANCE, GOWN, MUSIC, FRIENDS, CARDS, CELEBRATION, SPECIAL, COLLEGE

సరదా వాక్యాలు

కింది ఖాళీల్లో సరైన శరీర భాగాల పేర్లు రాస్తే వాక్యాలు అర్థవంతం అవుతాయి.

1. ☐☐ ప్రాణం తోకకు వచ్చింది.
2. ☐☐☐ వాసిలో ప్రమాదం తప్పింది.
3. ☐☐ మంచిదైతే ఊరు మంచిదవుతుంది.
4. ☐☐☐ చించుకుంటే కాళ్లమీద పడినట్లు
5. ☐☐ బంధం ఎంతో గొప్పది
6. ☐☐☐☐లో వైకుంఠం చూపించినట్లు
7. ☐☐☐కాలాక ఆకులుపట్టుకున్నా లాభం లేదు

- ఆర్. టీనా శ్రీభవిష్య, *విజయనగరం*

మంచు గడ్డలు మునగవెందుకు?

ఎందుకు? ఏమిటి? ఎలా?

ప్రశ్న: మంచు గడ్డలు నీటిలో ఎందుకు మునగవు?

- బి. రాజేశ్వర్, *పాన్కల్*

జవాబు: ఏయే ద్రవాల్లో ఏయే పదార్థాలు మునుగుతాయో లేదా తేలుతాయో తెలిపే ప్లవన సూత్రాలు పాఠ్యపుస్తకాల్లో ఉన్నాయి. ఒక ద్రవపు సాంద్రత కన్నా అందులో పడిన వస్తువు సాంద్రత తక్కువైతే ఆ పదార్థం తేలుతుందని ఎక్కువైతే మునుగుతుందని, సమానమైతే మునగకుండా తేలకుండా మధ్యలో వేలాడుతుందని ఆ సూత్రాలు తెలుపుతాయి. నీటి సాంద్రతకన్నా మంచు గడ్డ సాంద్రత తక్కువ. అందువల్లే మంచు గడ్డలు నీటిపై తేలుతున్నాయి. ప్రకృతిరీత్యా ఈ ధర్మం ఉండటం వల్లే చాలా తక్కువ ఉష్ణోగ్రత ఉన్న ధ్రువ ప్రాంతాలు, చలి ప్రాంతాల్లో ఉన్న సముద్రపు నీటిపై మంచుగడ్డలు ఉన్నా, కింద ఉన్న నీరు ద్రవరూపంలో ఉండటం వల్ల జలచరాలు బతుకుతున్నాయి. మరో తమాషా ఏంటంటే పైన మంచు గడ్డల బరువు వల్ల కిందున్న నీరు గడ్డకట్టే లక్షణం ఇంకా తగ్గిపోయి ద్రవ రూపంలోనే ఉంటుంది.



- ప్రొ॥ ఎ.రామచంద్రయ్య, *నిట్, వరంగల్; ఎడిటర్, చెకుముకి, జనవిజ్ఞాన వేదిక(తెలంగాణ)*

ఒక్కటి చాలు

ఆధారాలతో తెలుగు పదాలు రాయండి

1. Mother ☐ త
2. Lid ☐ త
3. Donor ☐ త
4. Swim ☐ త
5. Grandfather ☐ త
6. Crab ☐ త
7. Pair ☐ త

జవాబులు: **చిలిపిప్రశ్న:** నేలపైన! **సరదా వాక్యాలు :** 1. తల 2. వెంట్రుక 3. నోరు 4. కడుపు 5. పేగు 6. అరచేతి 7. చేతులు **ఒక్కటి చాలు:** 1. మాత 2. మూత 3. దాత 4. ఈత 5. తాత 6. పీత 7. జత **ఐదు తేడాలు కనుక్కోండి:** ఎలుగు తోక, నోరు, పెంగ్విన్ కాలు, రెక్క, గొడుగు

మా చిరునామా: హాయ్‌బుజ్జీ విభాగం, ఈనాడు ప్రధాన కార్యాలయం, రామోజీ ఫిలింసిటీ, అనాజ్‌పూర్, అబ్దుల్లాపూర్‌మెట్ మండలం, రంగారెడ్డి జిల్లా 501 512 email : hai@eenadu.net

ఈ నెలాఖరులోగా చేప పిల్లల విడుదల

నిజాంసాగర్, న్యూస్‌టుడే: ప్రాజెక్టులు, చెరువులలో సుమారు 60 శాతం వరకు నీరు చేరగానే ఈ నెలాఖరు వరకు ఎన్‌డీసీసీ పథకం కింద వంద శాతం రాయితీపై ఉచితంగా చేప పిల్లలను విడుదల చేయనున్నట్లు జిల్లా మత్స్యశాఖ అధికారిణి పూర్ణిమ తెలిపారు. గురువారం నిజాంసాగర్ మండలంలోని అచ్చంపేట చేప పిల్లల విత్తనోత్పత్తి కేంద్రం ఆవరణలో నిర్వహించిన ఫిషర్‌మెన్ కోఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ మహాజన సభలో పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం రాయితీపై తెప్పలు, వలలు, ద్విచక్రవాహనాలు, నాలుగు చక్రాల వాహనాలు అందజేయనున్నట్లు తెలిపారు. డాక్టర్ సీనప్ప ఆధ్వర్యంలో నలుగురు శాస్త్రవేత్తల బృందం కార్మికులకు చేపల పెంపకంలో రకాలు, పలు అంశాలపై అవగాహన కల్పించారు.



మహాజన సభలో మాట్లాడుతున్న జిల్లా మత్స్య శాఖ అధికారిణి పూర్ణిమ

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45: ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: ధనాభివృద్ధికి శ్రావణ శుక్రవారం రోజు ఏం చేయాలి? వాస్తు దోషాలను సులభంగా తొలగించుకోవడం ఎలా?, 08-30: టాలీవుడ్ టైమ్, 09-00: ఈనాడు సినిమా: నువ్వే కావాలి (తరుణ్, రిచా).

మధ్యాహ్నం

12-00: అభి'రుచి': ఘుమఘుమలు 'కాజూ మటర్ పన్నీర్', మీచేతి వంట 'బీట్‌రూట్ కుర్మా', 'గోబీ పుదీనా రైస్', జస్ట్ ఎ మినిట్ 'కొబ్బరి నువ్వుల బర్ఫీ' తయారుచేసే విధానం, ఇంటింటి వంటింటి చిట్కాలు.., 01-00: స్టార్ మహిళ (మెగా గేమ్ షో), 02-00: అభిషేకం (డైలీ సీరియల్), 02-30: అత్తారింటికి దారేది (డైలీ సీరియల్), 03-00: సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (విధి 2) (డైలీ సీరియల్), 03-30: ఆడదే ఆధారం (డైలీ సీరియల్).

సాయంత్రం

04-00: వసంతం (డైలీ సీరియల్), 04-30: వీర (రిపీట్), 05-30: ఆడాళ్ళా మజాకా! (హైదరాబాద్ - సఫిల్‌గూడ అతివలు ఉత్సాహంగా పాల్గొన్న గేమ్ షో...), 06-00: శ్రీభాగవతం (భక్తిరసాత్మక దృశ్యకావ్యం) (డైలీ సీరియల్), 06-30: ఒకరికి ఒకరు (డైలీ సీరియల్)

రాత్రి

07-00: సావిత్రి (డైలీ సీరియల్), 07-30: మనసు మమత (డైలీ సీరియల్), 08-00: స్వాతిచినుకులు (డైలీ సీరియల్), 08-30: నా పేరు మీనాక్షి (డైలీ సీరియల్), 09-00: ఈటీవీ న్యూస్, 09-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్: కంప్లీట్ కామెడీ షో, 10-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్ జల్సాటైం..

ఈటీవీ ప్లస్

ఉదయం
11:00 కిక్ రిపీట్
మధ్యాహ్నం
12:00 జబర్దస్త్ రిమిక్స్
01:00 గీత...సుబ్రమణ్యం రిపీట్
01:15 ఎవడి గోల వాడిదే రిపీట్
01:30 పటాస్ రిపీట్
02:00 అల్లరే అల్లరి రిపీట్
02:30 సరదాగా కాసేపు రిపీట్
03:00 తారక్ మామా అయ్యోరామ రిపీట్
03:30 పటాస్ పంచెస్
సాయంత్రం
04:30 ఎక్స్‌ప్రెస్ రాజా
05:00 జిల్ జిల్ జిగా
06:00 అమృతం రిపీట్
06:30 ఎక్స్‌ప్రెస్ రాజా
రాత్రి
07:30 తారక్ మామా అయ్యోరామ
08:00 ఈ-జంక్షన్ రిపీట్
09:00 పటాస్ రిపీట్
09:30 అమ్మాయి క్యూటు అబ్బాయి నాటు
09:45 టాప్స్
10:00 గీత...సుబ్రమణ్యం
10:15 ఎవడి గోల వాడిదే
10:30 తారక్ మామా అయ్యోరామ రిపీట్
11:00 పటాస్ రిపీట్
11:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్

ఈటీవీ లైఫ్

- ★ మానస (ఉ. 6:00, సా. 5:00 రా. 11:00)
- ★ ఆయుష్ (ఉ. 6:30)
- ★ యోగమంత్ర (ఉ. 7:00, సా. 5:30, రా. 10:30,11:30)
- ★ హెల్దీ & టేస్టీ – హెల్దీ డయాబెటిక్ (ఉ. 7:30)
- ★ అమృతం (ఉ. 8:00, మ. 12:30, రా. 8:00)
- ★ హెల్దీ & టేస్టీ - (ఉ. 8:30, మ. 1:00, సా. 6:00, రా. 8:30)
- ★ డా. ఈటీవీ – (ఉ. 9:00, 11.00, మ. 3:30, రా. 7:30)
- ★ జీవనరేఖ చైల్డ్ కేర్ - (ఉ. 9:30)
- ★ బాడీ మైండ్ & సోల్ - సుఖజీవనం (ఉ. 10:00)
- ★ ఆరోగ్యమస్తు - (ఉ. 10:30, మ. 1:30, 3:00, రా. 9:00)
- ★ విహారి (మ. 12:00, సా. 6:30, రా. 10:00)
- ★ హోమియో - (మ. 2:00, రా. 7:00)
- ★ లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్ (మ. 2:30, సా. 4:00, రా. 9:30).

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: మధురిమలు, 7-00: సన్‌రైజ్ సినిమా: దొరగారి దొంగ పెళ్ళాం (కృష్ణ, విజయశాంతి), 10-00: మార్నింగ్ షో: అమరజీవి(ఏన్నార్,జయప్రద), మధ్యాహ్నం: 1-00: మాట్నీ: అమ్మో ! ఒకటో తారీఖు (శ్రీకాంత్, రాశి), సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: చట్టం (రాంకీ, విజయశాంతి), రాత్రి: 7-00: ఫస్ట్‌షో: భక్తపోతన (నాగయ్య), 10-00: సెకండ్ షో: అల్లుడుగారూ జిందాబాద్ (శోభన్‌బాబు).

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - చికెన్ మసాలా ఇడ్లీ శాండ్విచ్ & హార్స్ గ్రామ్ ఫ్రైడ్ రైస్, ఉ.8.00, రా.9:00: బ్రేక్ ఫాస్ట్ షో – రాగి నువ్వుల కజ్జికాయలు & వాముకు నువ్వుల బజ్జీ, ఉ.9.30: పిండివంటలు, ప్రసాదాలు – నవరతన్ లడ్డు & గుమ్మడిపండు చలిమిడి, ఉ.10.00, రా.7:00: అతిథి – మీ ఇంటింటి నేస్తం, ఉ.11.00, రా.10.45: గోరు ముద్దలు – హోమ్ మేడ్ సెరిలాక్, ఉ.11.15, రా.8:30: డైట్ మెనూ – పీనట్ బట్టర్, ఉ.11.30, రా.8:00: బాబాయ్ హోటల్ - గోధుమ ప్రసాదం & పూర్ణం బూరెలు, మ.12.00: టేస్ట్ ఆఫ్ ఇండియా - నువ్వుల పప్పు చెక్కలు, మ.12.15, రా.10:15: మమ్మీస్ కిచెన్ – చంద్రకాంత గవ్వలు, మ.12.30, రా.8.45: "కౌ అండ్ కాఫ్" సూపర్ చెఫ్ - బంగాళదుంప పర్వల్ కూరగాయల వేపుడు, మ.12.45: సూప్స్ & స్టార్టర్స్ - ఫ్రైడ్ గోబీ గార్లిక్, మ.1.00: వావ్ ఏమి రుచి (జర్మన్ క్యూసైన్) – కోకోనట్ కర్రీ ఫ్రైడ్ చికెన్ & స్టిర్ ఫ్రైడ్ వెజిటబుల్స్ ఇన్ కోకోనట్ మిల్క్, మ.1.30, రా.10.00: చట్‌పట్ (అత్తమ్మ రుచుల స్పెషల్) మొక్కజొన్న పొట్లాలు, మ.1.45, రా.7.30: రోడ్ సైడ్ రుచులు, మ.2.15, రా.10.30: డిజైనర్ డిష్ – చికెన్ స్ట్రిప్స్ (ఒవెన్ స్పెషల్), మ.2.30: చోటా షెఫ్ – శెనగపప్పు పాయసం, సా.5.15: స్నాక్స్ – గుమ్మడి బిల్లలు.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360°, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 సుఖీభవ (రిపీట్), 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 01-00 ఈటీవీ 360°, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 తీర్థయాత్ర: శ్రీ మహాలక్ష్మి ఆలయం, కొల్హాపూర్, మహారాష్ట్ర, 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360°, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్)

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ(రిపీట్), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360°, 08-30 యువ (రిపీట్), 09-00 ఘంటారావం, 09-30 ఈటీవీ టాకీస్, 10-00 ఘంటారావం, 10-30 సుఖీభవ, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 కమర్షియల్ స్లాట్, 01-00 ఈటీవీ 360°, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 తీర్థయాత్ర: శ్రీ మహంకాళి దేవాలయం, తూప్రాన్, మెదక్ జిల్లా, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ: 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360°, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్).

ఏ ఛానల్లో ఏముంది.. 11-08-2017

ఉదయం: 05-30 సుప్రభాత వైభవం, 06-30 శుభోదయం + నిత్య పూజలివిగో, 07-00 విష్ణుసహస్ర నామ స్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు (అభిషేకం), 08-00 శతమానంభవతి, 08-30 పూజకు వేళాయె - మహాలక్ష్మి, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీత మాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు - కన్నడ, 10-30 లైవ్ పద్మావతి అమ్మవారి కల్యాణం - తిరుచానూరు, 11-30 ప్రత్యేక వార్తలు - ఆముక్త మాల్యద, **మధ్యాహ్నం:** 12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణు సహస్ర నామామృతం, 02-00 లైవ్ ఆర్జిత బ్రహ్మోత్సవం, 02-30 లైవ్ వసంతోత్సవం, 03-00 లైవ్ అమ్మవారి అభిషేకం, **సాయంత్రం:** 00-00 లలితాసహస్రనామస్తోత్ర పారాయణం, 04-30 మహాలక్ష్మి వైభవం - ప్రవచనం - చక్రవర్తి రంగనాథ్, 05-00 లైవ్ ఎస్.డి. సేవ తిరుమల, 06-00 లైవ్ ఎస్.డి. సేవ - తిరుచూర్, 06-30 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం + శ్రీనివాసగద్యం + లక్ష్మీ నృసింహ కల్యాణోత్సవం, 08-00 భక్తుల అనుభవాలు, 08-30 మహాలక్ష్మి వైభవం - చాగంటి, 09-00 ఆలయదర్శనం - పెద్దింట్లమ్మవారు - కొల్లేటికొండ, 09-30 శ్రీ దేవీ సప్తశతి - శ్రీసామవేదం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 మహాభారతం - అనుశాసనిక పర్వం

భక్తి TV — **ఉదయం:** 06-00 శ్రీలక్ష్మీ అభిషేకం (లైవ్), 7-00 అర్చన, 7-30 శ్రావణలక్ష్మీ నమోస్తుతే, 08-00 పుణ్యక్షేత్రం, 08-30 శ్రావణ శుక్రవార వైభవం (లైవ్), 09-00 లక్ష్మీ కటాక్షం, 11-00 ధర్మసందేహాలు, **సాయంత్రం:** 04-30 పుణ్యక్షేత్రం, 05-00 శ్రావణలక్ష్మీ నమోస్తుతే, 05-30 శ్రీ లలితాసహస్రం, 06-00 శ్రీపురం గోపూజ (లైవ్), **రాత్రి:** 07-00 భక్తివిశేషాలు, 07-30 అమృతకలశం, 08-00 పరిహారం, 09-00 లక్ష్మీ కటాక్షం, 09-30 లక్ష్మీ వైభవం, 10-00 ధర్మసందేహాలు, 10-30 భక్తివిశేషాలు.

జీ తెలుగు — **ఉదయం:** 07-30 అభిషేకం, 08-00 సినిమా: బ్రదర్స్, 11-00 కామెడి ఖిలాడీలు రిపీట్, **మధ్యాహ్నం:** 12-00 గోల్డ్ రష్, 01-00 బతుకు జట్కాబండి, 02-00 గృహప్రవేశం, 02-30 నా కోడలు బంగారం, 03-00 సూర్యవంశం (రిపీట్), 03-30 వారెవా, **సాయంత్రం:** 04-00 కామెడి ఖిలాడీలు, 05-00 జై కృష్ణా ముకుంద మురారి, 05-30 కుంకుమ భాగ్య, 06-00 పక్కింటి అమ్మాయి, 06-30 రామా సీతా.., **రాత్రి:** 07-00 అమెరికా అమ్మాయి, 07-30 ముద్ద మందారం, 08-00 దట్ ఈజ్ మహాలక్ష్మీ, 08-30 పున్నాగ, 09-00 కల్యాణ వైభోగం, 09-30 ముత్యాల ముగ్గు, 10-00 సూర్యవంశం, 10-30 ఇన్‌స్పెక్టర్ కిరణ్, 11-00 సినిమా: సౌఖ్యం.

మా — **ఉదయం:** 06-30 సిల్వర్‌స్క్రీన్, 07-00 మహాభారతం, 08-00 దిన ఫలం - రాశి ఫలాలు, 08-30 ఫన్ టైమ్, 09-00 సినిమా: చంద్రముఖి, **మధ్యాహ్నం:** 12-00 కోడలా కోడలా కొడుకు పెళ్లామా, 12-30 చిన్నారి పెళ్లికూతురు, 01-00 సంసారం ఒక చదరంగం, 02-00 కుంకుమపువ్వు, 02-30 బిగ్ బాస్ రిపీట్, 03-30 సినిమా: మనమంతా, **సాయంత్రం:** 05-30 ఓకే జాను, 06-00 ఉయ్యాలా జంపాలా, 06-30 చిన్నారి పెళ్లికూతురు, **రాత్రి:** 07-00 లక్ష్మీ కళ్యాణం, 07-30 అష్టాచమ్మా, 08-00 కోయిలమ్మ, 08-30 కుంకుమ పువ్వు, 09-00 మల్లీశ్వరి, 09-30 బిగ్ బాస్, 10-30 బిగ్ బాస్ రిపీట్.

జెమిని — **ఉదయం:** 06-00 టెలీషాపింగ్, 06-30 శ్రీ కరుణామయి దేవీ వైభవం, 07-00 సకలసిద్ధి, 07-30 అనుగ్రహం, 08-00 శ్రీ ఆంజనేయం రిపీట్, 08-30 నాటు వైద్యం, 09-00 సినిమా: శ్వేతనాగు, **మధ్యాహ్నం:** 12-00 నువ్వు నాకు నచ్చావ్ (రిపీట్), 12-30 చక్రవాకం, 01-00 నందిని (రిపీట్), 01-30 మొగలి రేకులు, 02-00 అమ్మ నేను ఓ అమ్మాయి, 02-30 నాగిని 2 (రిపీట్), 03-00 సినిమా: దిల్, **సాయంత్రం:** 06-00 ప్రతిఘటన, 06-30 శ్రీ ఆంజనేయం, **రాత్రి:** 07-00 నాతిచరామి, 07-30 నాగిని-2, 08-00 నువ్వు నాకు నచ్చావ్, 08-30 శనీశ్వరుని దివ్య చరిత్ర, 09-00 నందిని, 09-30 అగ్నిపూలు, 10-00 సినిమా: దృశ్యం.

HBO — **ఉదయం:** 06-00 న్యూ ఇయర్స్ ఈవ్, 08-18 లైట్స్ అవుట్, 09-42 ఫుల్ మెటల్ జాకెట్, 11-27 టీనేజ్ మ్యూటెంట్ నింజా టర్టిల్స్, **మధ్యాహ్నం:** 01-22 స్టార్ ట్రెక్ ఇంటూ డార్క్‌నెస్, 03-46 స్టెప్ అప్, **సాయంత్రం:** 05-27 షావోలిన్ సాకర్, 07-08 విస్కీ టాంగో ఫాక్స్‌ట్రాట్, **రాత్రి:** 09-00 కుంగ్ ఫూ పాండా 2.

పత్తిలో రసం పీల్చే పురుగుల నివారణ

పత్తి సాగులో సమస్యగా మారి, దిగుబడులను ప్రభావితం చేస్తున్న చీడపీడలను గుర్తించి సమగ్ర సస్యరక్షణ చర్యలు చేపడితే సాగు ఖర్చులు తగ్గడమే కాకుండా దిగుబడులు పెరిగి లాభాలు ఆర్జించవచ్చని దుగ్గొండి వ్యవసాయాధికారి దయాకర్ తెలిపారు. బీటీ పత్తి సాగులోకి వచ్చాక కాయతొలిచే పురుగుల ఉధృతి తగ్గి, రసం పీల్చే పురుగులు, తెగుళ్ల బెడద ఎక్కువైనందున వీటి నివారణకు పంటకాలంలో కనీసం 5-8 సార్లు పురుగు మందులను పిచికారి చేయాలి.

పచ్చదోమ: వీటి పిల్ల, తల్లి పురుగులు ఆకుల అడుగు భాగంలో చేరి ఆకుల నుంచి రసాన్ని పీలుస్తాయి. ఆకులు మొదట దోనెలుగా ముడుచుకొని లేత పసుపు రంగులోకి మారి అంచులు ఎర్రబడి క్రమేపి ఎండి రాలిపోతాయి. పైరు ఎదుగుదల క్షీణించి మొగ్గలురాక దిగుబడి తగ్గుతుంది. పైరు లేతదశ నుంచి పంట చివరి దశవరకు ఈ పురుగు ఆశిస్తుంది. ఆకులపై నూగు తక్కువ ఉన్న పత్తి రకాల్లో ఎక్కువగా ఆశిస్తుంది. వర్షపాతం, మబ్బులతో కూడుకున్న వాతావరణంలో ఈ పురుగు ఎక్కువగా వృద్ధి చెందుతుంది.



పురుగులు రసంపీల్చడంతో ముడుచుకున్న ఆకులు

నివారణ చర్యలు

★ పచ్చ దోమను తట్టుకునే నూగు ఎక్కువగా ఉన్న బీటీ వంగడాలను ఎంచుకొని సాగు చేయాలి.

★ ఇమిడాక్లోప్రిడ్ లేదా థయామిథాక్సామ్‌తో విత్తనశుద్ధి చేసి విత్తడం వల్ల 30 రోజుల వరకు రసం పీల్చే పురుగులను అరికట్టవచ్చు

★ నత్రజని ఎరువులను సరైన మోతాదులో సకాలంలో వేయాలి. లేకుంటే పురుగుల ఉధృతి పెరుగుతుంది.

★ పత్తిలో అంతరపంటగా పెసర, మినుము, సోయాచిక్కుడు, అలసంద, వంటి పంటలను సాగు చేయడంవల్ల మిత్ర పురుగులు బాగా వృద్ధి చెంది కొంతమేర పచ్చదోమ నియంత్రణకు దోహదపడుతాయి.

★ తొలిదశలో రసాయన మందులను పిచికారి చేయకుండా కాండానికి మందు పూసే పద్ధతి పాటించాలి.

★ కాండానికి మందు పూత మూడు సార్లు అనగా 30, 45 రోజులలో మోనోక్రోటోఫాస్, నీరు 1:4 నిష్పత్తిలో 60 రోజుల వయస్సులో ఇమిడాక్లోప్రిడ్, నీరు 1:20 నిష్పత్తిలో వాడాలి. కాండానికి మందు పూత పద్ధతి ద్వారా పచ్చదోమను ఎటువంటి పురుగు మందులు చల్లకుండా 70-80 రోజుల వరకు అదుపు చేయవచ్చు.

★ 5 శాతం వేపగింజల కషాయం లేదా వేపనూనె 5 మి.లీ., లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

★ పచ్చదోమకు ఎర పంటగా బెండను అక్కడక్కడ వేయాలి.

★ పత్తి పంట చుట్టూ జొన్నను రక్షణ పంటగా 2-3 వరుసలలో ఒత్తుగా వేయాలి.

★ మోనోక్రోటోఫాస్ 1.6 మి.లీ. లేదా ఫిప్రోనిల్ 2 మి.లీ. లేదా ఎసిఫేట్ 1.5 గ్రా. లేదా ఇమిడాక్లోప్రిడ్ 0.25 మి.లీ., లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

– న్యూస్‌టుడే, దుగ్గొండి

పెసర సాగులో యాజమాన్యం

వర్షాధారం కింద పెసర సాగు చేసిన రైతులు వర్షాభావ పరిస్థితులు ఏర్పడినప్పుడు ఒకటి, రెండు నీటి తడులను ఇవ్వాలని మహబూబ్‌నగర్ ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ రామకృష్ణ సూచించారు.



చిత్త పురుగు తొలిచిన ఆకులు

పెసరకు 20-25 రోజులకు ఒక తడి ఇవ్వాలి. మళ్లీ 40-45 రోజులకు ఒకసారి తేలికపాటి తడులు అందించాలి. పెసరకు తామర పురుగు, చిత్త పురుగు, తెల్లదోమ ఆశించవచ్చు. ఒక్కోసారి పొగాకు లద్దెపురుగు ఆశించవచ్చు. చిత్తపురుగులు పైన ఉండే రెండు ఆకులను ఆశిస్తాయి. వీటి బెడద ఎక్కువగా ఉన్నప్పుడు నివారించకపోతే 80 శాతం మొక్కలు ఈ దశలోనే చనిపోతాయి. నివారణకు 2.5 మి.లీ. క్లోరిపైరిఫాస్ లేదా 1.6 మి.లీ. మోనోక్రోటోఫాస్ లేదా ఎసిఫేట్ పిచికారి చేయాలి.

★ తామర పురుగుల నివారణకు 1.5 మి.లీ., ఫిప్రోనిల్ లీటరు నీటికి కలిపి పైరుపై పిచికారి చేయాలి. ఈ పురుగులు తొలిదశలో లేత ఆకులపై వృద్ధి చెంది ఆకుల అడుగు నుండి రసాన్ని పీలుస్తాయి. వీటివల్ల ఆకుముడత వైరస్ వ్యాప్తి చెందుతుంది. తెల్లదోమ నివారణకు 2 మి.లీ. మిథైల్ డెమెటాన్ పిచికారి చేయాలి. ఈ పురుగులు ఆకుల్లోని రసాన్ని పీలుస్తాయి. అంతే కాకుండా ఎల్లో మొజాయిక్ వైరస్ వ్యాధిని వ్యాపింపచేస్తాయి. పొగాకు లద్దెపురుగుల నివారణకు లింగాకర్షణ బుట్టలను ఉపయోగించాలి. ఎకరాకు ఎన్‌పివి 200 ఎల్.ఇ ద్రావణాన్ని సాయంకాలం పిచికారి చేయాలి.

– న్యూస్‌టుడే, మహబూబ్‌నగర్ (వ్యవసాయం)

రైతులకందించే ఎరువుల సరఫరా అంతా పారదర్శకంగా ఉండాలని కేంద్రం ఆదేశించింది. ఏ దుకాణం నుంచి ఎంత సరకు అమ్ముడైంది? ఎప్పుడు రైతుకందింది? ఏ రైతుకు చేరిందనే పూర్తి వివరాలు ఎప్పటికప్పుడు ఆన్‌లైన్ జరిగేలా కార్యాచరణ సిద్ధం చేస్తోంది. ఈ నెలాఖరులోగా పాయింట్ ఆఫ్ సేల్ యంత్రాలను దుకాణదారులకు అందించేందుకు యంత్రాంగం చర్యలు తీసుకుంటోంది. ఇక మీదట ఎరువుల విక్రయాల్లో అక్రమాలు జరగకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తోంది.



ఎరువుల విక్రయాలన్నీ ఇక ఆన్‌లైన్

కచ్చితమైన నిబంధనలు పాటించాలని కేంద్రం ఆదేశాలు

రైతు వారీగా ఆధార్ అనుసంధానం

న్యూస్‌టుడే, నిజామాబాద్ వ్యవసాయం

జిల్లా వ్యాప్తంగా 4.43 లక్షల ఎకరాల్లో వివిధ పంటలు సాగు చేస్తున్నారు. సీజన్‌లో సుమారు 60 వేల మెట్రిక్ టన్నుల యూరియా, 9 వేల మెట్రిక్ టన్నుల డీఏపీ, 7,800 మెట్రిక్ టన్నుల పోటాష్, 25 వేల మెట్రిక్ టన్నుల మిశ్రమ ఎరువులు వినియోగిస్తున్నారు. ఇందుకోసం జిల్లాలో ప్రైవేటుగా 133 ఎరువుల దుకాణాలున్నాయి. అలాగే 143 సహకార సంఘాల ఆధ్వర్యంలో క్రయవిక్రయాలు జరుతున్నాయి. రైతులకిచ్చే ఎరువులకు కేంద్రం రాయితీ ఇస్తోంది. ఈ లెక్కన జిల్లాలో అమ్ముడవుతున్న ఎరువులతో సుమారు రూ. 500 కోట్ల మేర కేంద్రం భరిస్తోంది. అయితే ఎంత విక్రయించామనేది అయా కంపెనీలు చెబితేనే కేంద్రానికి తెలిసే పరిస్థితి ఉంది. కొన్ని కంపెనీలు ఇతర అవసరాలకు వివిధ పరిశ్రమలకు కూడా రాయితీ లేని ఎరువులను అందిస్తుంటుంది. అయితే కొన్ని సంస్థలు రైతులకే ఎక్కువ లబ్ధి చేకూరుస్తున్నట్లు కేంద్రం నుంచి భారీగా ప్రోత్సాహకాలు పొందుతున్నాయి. దీనిని అరికట్టేందుకే కట్టుదిట్టంగా పంపిణీ ప్రక్రియ ఉండాలని నిర్ణయం తీసుకుంది. ఇందుకు సంబంధించి అధికారులకు, ప్రధాన డీలర్లకు ఇప్పటికే శిక్షణ అందించారు.

జిల్లాలో సాగు భూమి: 4.43 లక్షల ఎకరాలు



జిల్లాలో రైతులు: 2.60 లక్షల మంది

అవసరమయ్యే ఎరువులు: 1.13 లక్షల మెట్రిక్ టన్నులు

ఏటా రైతులకు అయ్యే వ్యయం: సుమారు రూ.700 కోట్లు

పూర్తి వివరాలతో బిల్లులు

రైతుకు ఎరువులు కావాలంటే వెంట ఆధార్‌కార్డు తీసుకొని వెళ్లాలి. రైతు వెళ్లలేని పక్షంలో వాహనాదారుడికి, లేదా ఇతరులను దుకాణానికి ఇచ్చి పంపిస్తే.. రైతు ఆధార్‌కార్డుతో పాటు వచ్చిన వ్యక్తి తాలుకూ ఆధార్‌కార్డును కూడా పాయింట్ ఆఫ్ సేల్ యంత్రాల్లో నిక్షిప్తం చేయడం జరుగుతుంది. ఏ రకమైన ఎరువును ఎంత మొత్తం రాయితీ ధరతో పాటు రైతుకు అందే ధరను కూడా బిల్లులో తెలిసేలా రశీదు వస్తుంది. దీంతో ఏ రైతు ఎంత మేర ఎరువులు కొన్నారు? ఎంత రాయితీ పొందారు? ఎంతవరకు సద్వినియోగం చేసుకున్నారనే దానిపై దుకాణం వారీగా, మండలం, జిల్లా వారీగా ఏఏ కంపెనీలు ఎరువులు ఎంతవరకు అమ్ముతున్నాయనేది లెక్కలు తెలుస్తాయి. సాగు అంచనాలకు సరిపడా ఎరువులు రావడం, రైతు వారీగా ఎంత అవసరమున్నదనే విషయాలు పూర్తిగా ఆన్‌లైన్ ద్వారా అధికార యంత్రాంగానికి తెలుస్తాయి. కొనుగోలు చేసే సమయంలో కొంత ఇబ్బందైనా కృత్రిమ కొరత లేకుండా సరైన ధరకు రైతుకు అందే వీలుంటుంది.

పాస్‌వర్డ్ కేటాయించాం

- వాజిద్‌హుస్సేన్, జిల్లా వ్యవసాయాధికారి, నిజామాబాద్



జిల్లాలో ఎరువులు విక్రయించే ప్రైవేటు, సహకార దుకాణాలన్నింటికి ఐడీ నంబరు ఇచ్చి పాస్‌వర్డ్ కూడా అందజేశాం. అవసరమైన శిక్షణ ఇచ్చాం. యంత్రాలు వచ్చిన వెంటనే ఆన్‌లైన్ ప్రక్రియ ప్రారంభిస్తాం. ఈనెలాఖరు నుంచి అమ్మేలా చర్యలు తీసుకుంటాం.


గతేడాదే మార్గదర్శకాలు



ఎరువుల అమ్మకాలన్నీ ఎప్పటికప్పుడు ఆన్‌లైన్ చేయాలని గతేడాదే కేంద్రం మార్గదర్శకాలిచ్చింది. అందులో భాగంగా దేశంలోని 16 జిల్లాల్లో ప్రయోగాత్మకంగా ఆధార్ ఆధారిత ఎరువుల పంపిణీ చేపట్టింది. అక్కడ పారదర్శకంగా జరగడంతో దేశవ్యాప్తంగా ఇదే అమలు చేయాలని భావించింది. ఈ ఖరీఫ్ నుంచి మన జిల్లాలోను ఫర్టిలైజర్ మానిటరింగ్ సిస్టంను ఏర్పాటుచేసి ఎరువులు విక్రయించాలని నిర్ణయించారు. అయితే పాయింట్ ఆఫ్ సేల్ యంత్రాలు రాకపోవడంతో అమలు అచరణలోకి రాలేదు. ఈ యంత్రాలను ఎరువుల కంపెనీలే సంబంధిత డీలర్లకు అందించాలని ఆదేశాలిచ్చారు. కానీ సీజన్ పూర్తవుతున్న ఇప్పటివరకు ఎక్కడా ఆన్‌లైన్ ప్రక్రియ ద్వారా ఎరువుల విక్రయాలు కొనసాగించలేదు. దీనిపై తాజాగా కేంద్రం ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ నెలాఖరులోగా సరిపడా యంత్రాలిచ్చి విక్రయాలు జరపాలని వ్యవసాయశాఖను ఆదేశించింది. దీంతో ఇందుకు సంబంధించిన ప్రక్రియను పూర్తి స్థాయిలో అమలు జరిగేలా అధికారులు అయా కంపెనీలకు నోటీసులిచ్చారు.

సీఎం సభకు 600 బస్సులు

ఇబ్బందుల పాలైన ప్రయాణికులు



కామారెడ్డి బస్సు డిపోలో బస్సులు నడపడం లేదని అధికారులు ఏర్పాటు చేసిన బోర్డు

నిజామాబాద్ అర్బన్, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి కేసీఆర్ జిల్లా పర్యటనలో భాగంగా ఎస్సారెస్పీ వద్ద ఏర్పాటు చేసిన బహిరంగ సభకు కార్యకర్తలను, ప్రజలను తరలించేందుకు ఆర్టీసీ బస్సులను భారీగా తరలించడంతో ప్రయాణికులు ఇబ్బందుల పాలయ్యారు. ముఖ్యమంత్రి సభకు చలో ఎస్సారెస్పీ పేరుతో జనసమీకరణ చేపట్టడానికి నియోజకవర్గాల వారీగా ఎమ్మెల్యేలు, నాయకులు ఆర్టీసీ బస్సులను అద్దెకు తీసుకున్నారు. జిల్లాలోని ఆరు డిపోల పరిధి నుంచి 600 బస్సులను సభకు తరలించారు. బాల్కొండ నియోజక వర్గం నుంచి 246 బస్సులు, ఆర్మూర్ నియోజక వర్గం నుంచి 161, నిజామాబాద్ రూరల్ 119, నిజామాబాద్ అర్బన్ నుంచి 40 బస్సులు, బోధన్ నుంచి 35 బస్సులు సభ కోసం అద్దెకు తీసుకున్నారు. మొత్తం 600 బస్సులు అద్దెకు ఇవ్వడంతో నిజామాబాద్ జిల్లాకు చెందిన 460 బస్సులతో పాటు మెదక్ జిల్లా నుంచి 140 ఆర్టీసీ బస్సులను జిల్లాకు తెప్పించారు. జిల్లాకు చెందిన 460 బస్సుల్లో కామారెడ్డి నుంచి 96, బాన్సువాడ నుంచి 85 బస్సులు తెప్పించారు. ఉదయం నుంచే ఆర్టీసీ బస్సులన్నింటిని గ్రామాలకు తరలించడంతో అన్ని బస్టాండ్లు బస్సులు లేక ఖాళీగా దర్శనం ఇచ్చాయి. కామారెడ్డి, నిజామాబాద్ బస్టాండ్లలో ఏకంగా బస్సులు నడపడం లేదంటూ బోర్డులు ఏర్పాటు చేశారు.

ప్రయాణికుల కష్టాలు

ఆర్టీసీ బస్సులను సీఎం సభకు తరలిస్తారనే ముందస్తు సమాచారం లేకపోవడంతో గురువారం ఉదయం నుంచే ప్రయాణికులు బస్టాండుకు వచ్చి బస్సుల కోసం పడిగాపులు కాశారు. జిల్లా ప్రధాన బస్టాండు నుంచి హైదరాబాద్, సికింద్రాబాద్‌కు వెళ్లే రాజధాని, సూపర్‌లగ్జరీలు తప్ప మిగిలిన అన్ని బస్సులు సీఎం సభకు తరలించారు. ప్రధానంగా పల్లె వెలుగు, ఎక్స్‌ప్రెస్‌లు, డీలక్స్‌ల బస్సులను సభకు తరలించడంతో గ్రామాలకు, మండల కేంద్రాలకు వెళ్లేవారు ఇబ్బందుల పాలయ్యారు. పిల్లలు, లగేజీలతో బస్టాండుకు వచ్చిన ప్రయాణికులు ఏం చేయాలో తెలియక ఆర్టీసీ బస్టాండులో అందుబాటులో ఉన్న సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పలువురు తప్పని పరిస్థితిలో ఆటోలను ఆశ్రయించారు. ఇదే అవకాశంగా భావించిన ఆటోడ్రైవర్లు ఇష్టారాజ్యంగా ఛార్జీలు వసూలు చేశారు.

నిజామాబాద్ ప్రధాన బస్టాండ్‌లో కనిపించని బస్సులు

